ప్రజాశక్తి

శుక్రవారం 22 డిసెంబర్ 2023 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

సమాన పనికి

సమాన వేతనం ఇవ్వాలి

- ఉద్యోగ భద్రత కల్పించాలి..
- 'సమగ్ర' ఉద్యోగుల ధర్నాలో

ఎమ్మెల్సీ లక్ష్మణరావు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు

ప్రజాశక్తి-బాపట్ల

సమగ్ర శిక్ష అభియాన్ విద్యా విభాగాల్లో ఉద్యోగులకు జీతాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఎమ్మెల్సీ కె.లక్ష్మణరావు డిమాండ్ చేశారు. గురువారం సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు బాపట్ల కలెక్టరేట్ ప్రధాన ద్వారం వద్ద చేస్తున్న రెండో రోజు ధర్నా శిబిరంలో లక్ష్మణరావు పాల్గొని.. ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని కోరారు. 12 ఏళ్లుగా చాలీచాలని జీతాలతో సమగ్ర శిక్ష ఉద్యోగులు కాలం వెళ్లదీస్తున్నారని పేర్కొన్నారు. సర్వ శిక్ష అభియాన్ ▶ 2లో



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

చెకుముకి సంబరాలు విజయవంతం

జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి జయప్రకాశ్

3లో ▶



ఎమ్మెల్సీ లక్ష్మణరావుకు అర్జీ ఇస్తున్న అంగన్‌వాడీలు



మార్టూరులో పొర్లుదండాలతో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

హామీలు అమలయ్యే వరకూ ఉద్యమం

- ఎమ్మెల్సీ లక్ష్మణరావు
- మానవహారం, భిక్షాటనతో

అంగన్‌వాడీల నిరసన

- పదో రోజూ కొనసాగిన సమ్మె



యర్రగొండపాలెంలో అంగన్‌వాడీల మానవహారం

ప్రజాశక్తి-బాపట్ల, ఒంగోలు బ్యూరో


జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేసేవరకు అంగన్‌వాడీ ఉద్యమాన్ని ఉధృతం చేయాలని ఎమ్మెల్సీ లక్ష్మణరావు పిలుపునిచ్చారు. గురువారం బాపట్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మెకు ఎమ్మెల్సీ లక్ష్మణరావు సంఘీభావం తెలిపారు. ప్రకాశం, బాపట్లలో అంగన్‌వాడీల సమ్మె గురువారం పదోరోజుకు చేరుకుంది. పలు చోట్ల అంగన్‌వాడీలు మానవహారాలు నిర్మించి.. భిక్షాటన చేసి.. నిరసన తెలిపారు. దర్శిలో గడియారస్తంభం సెంటర్లో అంగన్‌వాడీలు మానవహారం చేస్తుండగా ఎస్సై రామకృష్ణ వచ్చి పర్మిషన్ లేదని అరెస్టు చేస్తామని బెదిరించారు. దీంతో పోలీసులకు సీఐటీయు నాయకులు సందు వెంకటేశ్వరరావు, తాండవ రంగారావుకు మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ట్రాఫిక్‌కు అడ్డంగా బైటాయించడం తగదని పోలీసులు సర్దిచెప్పడంతో నాయకులు ఆందోళన విరమించారు. మార్టూరులో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా సర్వీస్ రోడ్డుపై పొర్లు దండాలతో వినూత్నంగా నిరసన తెలిపారు.

బాపట్లలో అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెకు ఎమ్మెల్సీ లక్ష్మణరావు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల ఉద్యమ ఉధతికి ప్రభుత్వం దిగిరావాలన్నారు. ఖచ్చితంగా అంగన్వాడీల ఉద్యమం విజయవంతవుతుందన్నారు. అంగన్వాడీ ఉద్యమానికి భాగస్వామ్యంతో అండదండలు అందిస్తామన్నారు. ఎమ్మెల్సీ లక్ష్మణరావుకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అంగన్వాడీ నాయకులు అందజేశారు. అంగన్వాడీల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరావమ్మ మాట్లాడుతూ అంగన్వాడీలకు జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే 2024 ఎన్నికల్లో జగన్‌కు రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అంగన్‌వాడీ నాయకత్వాన్ని చర్చలకు పిలిచి ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే సమ్మెను మరింత ▶ 2లో

అంతా సర్వేల మాయ.!

- వ్యూహకర్తల నివేదికలే కీలకం
- సీనియర్ నేతల

సిఫార్సులకూ మంగళం



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

నిత్యం ఓటర్లకు సర్వే సంస్థల నుంచి ఫోన్లు వస్తున్నాయి. మీరు ఏ పార్టీకి ఓటేస్తారు? ప్రభుత్వం తీరు ఎలా ఉంది? పథకాలు అందుతున్నాయా? లేదా? చంద్రబాబు, జనసేన కూటమికి ఓటేస్తారా? లేక జగన్‌కు ఓటేస్తారా? అంటూ పలు ప్రశ్నలతో ఓటర్లకు రోజుకు రెండు మూడు సంస్థల నుంచి ఫోన్లు వస్తున్నాయి. అభిప్రాయాన్ని స్పష్టంగా చెప్పడానికి నెంబర్లు నొక్కాలని సూచిస్తున్నారు. అంటే వాళ్లకు ఏమి కావాలో దాన్ని ముందుగానే నిక్షిప్తం చేసి ఫోన్లు చేసి సమాచారం సేకరిస్తున్నారు. ఇంకో రూపంలో సంస్థలు జనంలోనే ఉంటూ వాళ్ల అభిప్రాయాలను కూడా సేకరిస్తున్నారు. ఇప్పటికే చాలా సర్వేలు జరిగాయి. మళ్లీ కొన్ని సర్వేలు మొదలుపెట్టారు. ఇవన్నీ ఎన్నికల్లో జనం నాడి పట్టేందుకే..

పార్టీల అధినేతలు ఇప్పుడు ఎన్నికల వ్యూహకర్తల సర్వే నివేదికలతోనే వ్యూహాలు నడుపుతున్నారు. సొంత బుర్ర ఏమీ కనిపించడం లేదు. సొంత ఆలోచనలు, ప్రజల నాడిపై దృష్టి లేదు. సర్వే సంస్థల నివేదికలే కీలకంగా మారాయి. సీనియర్ నేతల అభిప్రాయాలకు విలువలేదు. వాళ్ల సిఫార్సులకు దిక్కులేకుండా పోయింది. జిల్లాలో పాతిక, ముప్పై ఏళ్లుగా రాజకీయం చేసిన నేతలూ ఇప్పుడు టిక్కెట్టు వస్తుందా? రాదా? అనే సంశయంలో పడ్డారు. ఈ పరిస్థితుల్లో రాజకీయాలు చేయాల్సి వస్తోందని నేతలు నిర్వేదంలో ఉన్నారు. ఇప్పుడు ప్రధాన పార్టీలన్నీ ఇదే పంథాను అనుసరిస్తున్నాయి. పార్టీల కార్యక్రమాలు, అధినేతల పర్యటనలు, బహిరంగసభల నిర్వహణ అంతా ఎన్నికల వ్యూహకర్తలదే ప్రణాళిక. వాళ్లు చెప్పినట్లు నడవాల్సిందే.. చివరికి టిక్కెట్లు కూడా వ్యూహకర్తలు నిర్ణయిస్తున్నారు. నేతలు జనంతోనే మమేకమైనా ఉపయోగం లేకుండా పోయింది. వైసిపి విషయానికి వస్తే గడపగడపకూ తిరగాలని ఎమ్మెల్యేలను పదేపదే నెట్టారు. ఎక్కువగా ఎవరైతే తిరిగారో వారిని కూడా ఇప్పుడు సర్వే నివేదికలు బాగాలేవనే సాకుతో పక్కనబెట్టేస్తున్నారు. సర్వే నివేదికల ఆధారంగానే మంత్రి ఆదిమూలపు సురేష్‌ను కొండపికి, బాపట్ల జిల్లా నుంచి మరో మంత్రి మేరుగ నాగార్జునను సంతనూతలపాడుకు పంపారు. జిల్లాలో వైసిపి నేతలపై ఉన్న నివేదికల సారాంశంపైనా చర్చ సాగుతోంది. ఎవరికి బాగుంది? ఎవరికి బాగా లేదనే దానిపైనా స్పష్టత లేదు. మంత్రినే మార్చేశాక ఎవరి పనితీరు బాగుందని భావించాలనే చర్చ సాగుతోంది. జిల్లాలో అన్ని నియోజకవర్గాలలో వైసిపి సిట్టింగు ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిల పనితీరు సంతృప్తిగా లేదనే నివేదికలు చెబుతున్నాయని సమాచారం. వీటి ఆధారంగానే మార్పులు చేస్తున్నారు. అభ్యర్థుల ఎంపికలో వీటినే ప్రామాణికంగా తీసుకుంటున్నారు. ఈపాటికే సీటు వస్తుందని భావించిన సీనియర్ నేతలకూ ఇప్పుడు సర్వేల నివేదికల్లో బాగాలేదనే చర్చను బయటకు తెస్తున్నారు. దీంతో స్థానాలను మార్చాలా? లేక పూర్తిగా పక్కనబెట్టాలా? అనేదీ తర్జనభర్జన సాగుతోంది. ఇప్పటికే సంతనూతలపాడు ఎమ్మెల్యేను, అద్దంకి ఇన్‌ఛార్జిని పక్కనపెట్టేశారు. వీరి సరసన ఇంకా కొందరు చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి. సీనియర్ ఎమ్మెల్యేలు బాలినేని శ్రీనివాసరెడ్డి, కరణం బలరాం పేర్లు ఇంకా అధికారికంగా టిక్కెట్టు ప్రకటించలేదంటే పరిస్థితి ఎలా ఉందో చెప్పాల్సిన అవసరం లేదు. మాజీ మంత్రి శిద్దారాఘవరావు టిక్కెట్టు ▶ 2లో



ఆగి ఉన్న లారీని ఢీకొన్న లారీ

ప్రాణాలు బలిగొన్న పొగమంచు

లారీలు ఢీకొని డ్రైవర్, క్లీనర్ మృతి



మృతిచెందిన సురేష్

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

పొగ మంచు కారణంగా ఆగి ఉన్న లారీని వెనుక నుండి మరో లారీ ఢీకొట్టడంతో డ్రైవర్, క్లీనర్ మతిచెందిన ఘటన మార్టూరు సమీపంలోని రాజుపాలెం పోలీస్ చెక్ పోస్ట్ వద్ద జాతీయరహదారిపై గురువారం ఉదయం చోటుచేసుకుంది. ఎస్ఐ ముసలం శ్రీనివాసరావు కథనం ప్రకారం.. విజయవాడ నుండి మధురైకి స్టీల్ లోడుతో వెళుతున్న లారీ రాజుపాలెం వద్ద టైర్ పంచర్ అవ్వడంతో నడిరోడ్డుపై నిలిపాడు. లారీడ్రైవర్ రోడ్డుపై ఆకులు వేసి.. క్లీనర్‌తో టైర్ మార్పిస్తున్నాడు. ఈ క్రమంలో అదే మార్గంలో వస్తున్న మరో లారీ జాతీయరహదారిపై నిలిపి ఉంచిన లారీని పొంగ మంచు వల్ల గుర్తించలేక బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో రోడ్డుపై టైర్ మారుస్తున్న మధురైకి చెందిన రాజు(55) అక్కడికక్కడే మతి చెందాడు. ఢీకొట్టిన లారీలోని ప్రకాశం జిల్లా టంగుటూరుకి చెందిన డ్రైవర్ మేడవరపు అజయ్ సురేష్(46) లారీ కేబిన్‌లో ఇరుక్కుపోయి అక్కడిక్కడే దుర్మరణం చెందాడు. పోలీసులు రెండు మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.



చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి

ఘనంగా సెమీ క్రిస్మస్

పేదలకు చీరలు పంపిణీ

ప్రజాశక్తి-చీరాల

ప్రజలు పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. గురువారం సీఎం జన్మదినోత్సవం సందర్భంగా పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలో ఆయన మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అదే విధంగా క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ ప్రేమ, ఐక్యత కలిగి ఉండాలని అన్నారు. తోటివారికి సాయం చేయటమే నిజమైన క్రిస్మస్ అని తెలిపారు. చదువుతోనే మనిషికి విలువ పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డివో పి సరోజిని, మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, పట్టణ అధ్యక్షులు కొండ్రు బాబ్జి, మునిసిపల్ కమిషనర్ కే రామచంద్రారెడ్డి, కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, కౌన్సిలర్లు మించాల సాంబ శివరావు, కీర్తి వెంకటరావు, చీమకుర్తి బాలకృష్ణ, బత్తుల అనిల్, గొట్టిపాటి ఎబినేజర్, గుంటూరు ప్రభాకరరావు, మల్లెల లలిత రాజశేఖర్, కల్వకూరి యానాదిరావు, పొత్తూరి సుబ్బయ్య, బాపట్ల జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు, వైసీపీ నాయకులు వాసిమళ్ల బ్రదర్స్, ప్రసాద్‌రెడ్డి, షేక్ సుభాని, కోలా శివ, రియాజ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రపంచీకరణ విధానాలపై పోరాడాలి

ప్రజాశక్తి-సంతనూతలపాడు



మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర నాయకురాలు శ్రీనివాస కుమారి

గత రెండున్నర దశాబ్దాలుగా అమలు జరుగుతున్న ప్రపంచీకరణ విధానాలు ప్రజల జీవితాను చిన్నాభిన్నం చేస్తున్నాయని ఐద్వా రాష్ట్ర నాయకురాలు శ్రీనివాస కుమారి, సీఐటీయూ జిల్లా నాయకులు జివి కొండారెడ్డి అన్నారు. గురువారం సంతనూతలపాడులోని సుందరయ్య భవన్లో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా ప్లీనం జరిగింది. ఈ సమావేశానికి ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సయ్యద్ షర్మిల అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పాలకులు అనుసరిస్తున్న విధానాలు అవినీతి, అధిక ధరలు, ఆకలి, నిరుద్యోగం, దారిద్ర్యాన్ని అసమానతల్ని తీవ్రంగా పెంచాయని అన్నారు. ఈ సమస్యల యొక్క ప్రభావాలు స్త్రీల మీద మరింత తీవ్ర రూపం దాల్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు తమ సామాజిక బాధ్యత నుంచి ప్రజా సంక్షేమాన్ని విస్మరించి ప్రభుత్వ రంగం అంతా ప్రైవేటుపరం చేస్తున్నాయని, దీని విషమ ఫలితాలు పురుషుల కన్నా మహిళల మీద ఎక్కువగా ఉన్నాయని అన్నారు. విద్య, వైద్యం అందుబాటులో లేని స్థితికి చేరాయని, పనిచేస్తున్న చోట కూడా భద్రత లేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ధరలు ఆకాశాన్ని అంటాయని, అవినీతి విశ్వరూపం దాల్చిందని అన్నారు. పుట్టినప్పటి నుంచి జీవితాన్ని ఎదురీతున్న మహిళలకు పురుషాధిపత్యం కలిగిన సమాజం అడుగడుగునా వారి చైతన్యాన్ని అడ్డుకుంటున్నదని, ప్రపంచీకరణ విధానాలు దీనికి తోడయ్యాయని అన్నారు. ఈ విధానాలతో సాంస్కృతిక కాలుష్యం పెరిగిందని, విచ్చలవిడి అసభ్యత, ఫోన్లో పోర్న్ వీడియోలు మహిళలపై అకృత్యాలు పెరిగేందుకు దారితీస్తున్నాయని అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా విశాల ఐక్యవేదికల ద్వారా ఉద్యమించాలని, తద్వారానే ఈ వినాశకర విధానాలను ఎదుర్కోగలమని అన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి గత కార్యక్రమాల సమీక్షను, భవిష్యత్ కర్తవ్యాల రిపోర్టును ప్రవేశపెట్టారు. సమావేశానికి హాజరైన కార్యకర్తలందరూ చర్చించి, కార్యక్రమాన్ని రూపొందించుకున్నారు. సమావేశానికి ముందుగా ఐద్వా జిల్లా నాయకురాలు ఎన్ మాలతి ఐద్వా పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా నాయకురాలు బి పద్మ సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ ప్లీనం సమావేశంలో జిల్లా నాయకులు కే లక్ష్మీ ప్రసన్న, ఎస్‌కె ఖాదరున్నీసా, జి భానుమతి, ఎస్‌కె మాదారమ్మ, ఎస్‌డి రమీజా, కె అంజలి, సిహెచ్ శాంత కుమారి, ఎస్కే షమీనా, కె రత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం నీడలో ఆర్వో ప్లాంట్

ప్రజాశక్తి-సిఎస్‌పురం రూరల్



మరమ్మతులకు నోచుకోని ఆర్వో ప్లాంట్

మండలంలోని ఏ కొత్తపల్లి గ్రామంలో మరమ్మతులకు గురైన ఆర్వో ప్లాంట్‌ను బాగు చేయించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో గ్రామస్తులు తాగునీటి కోసం అవస్థలు పడుతున్నారు. ఏ కొత్తపల్లి గ్రామప్రజలకు ఫ్లోరిన్ రహిత తాగునీటిని అందించేందుకు 2017 ప్రాంతంలో అప్పటి టిడిపి ప్రభుత్వ పాలనలో రూ.7 లక్షలతో ఆర్వో ప్లాంట్ నిర్మించారు. అప్పటి ఎమ్మెల్యే కదిరి బాబురావు ఈ పథకాన్ని ప్రారంభించారు. అయితే రెండేళ్ల క్రితం ఈ ఆర్వో ప్లాంట్ మరమ్మతులకు గురైంది. ఈ ఆర్వో ప్లాంట్‌కు మరమ్మతులు చేపట్టక పోవడంతో గ్రామస్తులు తాగునీటి కోసం అవస్థలు పడుతున్నారు. కొద్దిమంది గ్రామస్తులు గ్రామంలో ఉన్న ప్రైవేటు వారి ఆర్వో ప్లాంట్ వద్ద నీళ్లు కొనుగోలు చేసి తాగుతుండగా, మరి కొద్దిమంది డీప్ బోర్ ద్వారా వచ్చే నీటిని తాగుతూ సరిపెట్టుకుంటున్నారు. ఫ్లోరిన్ రహిత నీటిని అందించాలన్న ప్రభుత్వ ఉద్దేశం నీరుగారిపోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆర్వో ప్లాంట్‌కు మరమ్మతులు చేయించి ఫ్లోరిన్ రహిత నీటిని అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయంపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమేష్‌ను ప్రజాశక్తి వివరణ కోరగా ఆ ఆర్వో ప్లాంట్‌ను పంచాయతీ వారికి అప్పగించామని, వారు మరమ్మతులు చేయించుకోవాల్సి ఉందన్నారు. పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్యను ప్రజాశక్తి వివరణ కోరగా మరమ్మతులకు దాదాపు లక్షకు పైగా ఖర్చు అవుతుందని, చిన్న పంచాయతీ అయినందున అంత నగదు పంచాయతీలో లేకపోవడంతో మరమ్మతులు చేయించలేక పోయామన్నారు.

హామీలు అమలయ్యే వరకూ ఉద్యమం

(మొదటిపేజీ తరువాయి)

ఉధృతం చేస్తామన్నారు. సమ్మెకు సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాస రావు, కార్యదర్శి వినయ్‌కుమార్, జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు, సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్, సిపిఎం బాపట్ల పట్టణ కార్యదర్శి భోగిరెడ్డి, శరత్, సామ్యూల్ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి రేఖ ఎలిజిబెత్, బాపట్ల నియోజకవర్గ అధ్యక్షులు శైలశ్రీ, హేమమాలిని, లత, గీత, శ్రీలత, కుమారి పాల్గొన్నారు.

పదోరోజుకు చేరిన సమ్మె

అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె పదో రోజుకు చేరుకుంది. అంగన్‌వాడీ కేంద్రాలు మూతపడినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదు. పంతానికే పోతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సిఎం ఇచ్చిన హామీ అమలు చేయకపోతే ఎవరిని అడగాలన్నదే ప్రశ్నగా మారింది. పది రోజులుగా అంగన్‌వాడీలు వీధినపడ్డారు. ఆందోళనలు చేసినా ఫలితం లేక సమ్మెలోకి వెళ్లారు. మంత్రులు గానీ, ఎమ్మెల్యేలు గానీ అంగన్‌వాడీల సమ్మెపై దృష్టి పెట్టడం లేదు. ప్రజా సమస్యలను వదిలేశారు. ఈ పరిస్థితుల్లో అంగన్‌వాడీలు అన్నిచోట్లా సిఐడిఎస్ ప్రాజెక్టుల వద్దనే రోజంతా ఉంటున్నారు. ప్రభుత్వం ఎప్పుడు స్పందిస్తుందో అనే నిరీక్షణలో ఉన్నారు. గురువారంనాడు పలుచోట్ల మానవహారాలు చేపట్టారు. సిఎం జగన్ పుట్టిన రోజు సందర్భంగా పొదిలిలో భిక్షాటన చేపట్టారు. వివిధ రూపాల్లో నిరసనలు చేశారు. ఒంగోలులో కలెక్టరేట్ వద్ద ధర్నా కొనసాగుతోంది. మార్కాపురం, కనిగిరి రెవెన్యూ డివిజన్లతోపాటు అన్ని పట్టణాల్లో అంగన్‌వాడీలు పట్టువదలకుండా సమ్మెలోనే ఉన్నారు.

అంతా సర్వేల మాయ.!

(మొదటిపేజీ తరువాయి)

కోసం తీవ్రంగా ప్రయత్నించాల్సిన పరిస్థితి వచ్చింది. సిట్టింగులకు సర్వేల గండం వెంటాడుతోంది. తెలుగుదేశంలో దర్శి మినహా అన్నిచోట్లా అభ్యర్థులు ఖరారైనట్లేనంటున్నారు. జనసేనతో పొత్తులో భాగంగా దర్శిని కేటాయించే అవకాశాలున్నాయి. మిగతాచోట్ల సిట్టింగులు, ఇన్‌ఛార్జిలే అభ్యర్థులుగా రంగంలో ఉంటారని పార్టీ నేతలు స్పష్టం చేస్తున్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

ఉద్యోగులకు పలు సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఎమ్మెల్సీ సాబ్జీ మృతికి సంతాపంగా శిబిరంలో రెండు నిమిషాలు మౌనం పాటించారు. శిబిరం నిర్వహణకు యూటీఎఫ్ పక్షాన రూ.పది వేలు, ఏపీటీఎఫ్ పక్షాన రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక రాష్ట్ర కార్యదర్శి కుర్రా రామారావు, ఏపీటీఎఫ్ నాయకులు చాంద్ బాషా, జిలానీ, కత్తి శ్రీనివాసరావు, బాలాజీ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు, అధ్యక్షులు జె.వినయ్‌కుమార్, సమగ్ర శిక్ష జిల్లా నాయకులు టి.మాణిక్యరావు, జాన్ వెస్లీ, రమేష్, సాయికుమార్, జిల్లా స్థాయి సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన 'రాహుల్ మీనా'

ప్రజాశక్తి-మార్కాపురం


రాహుల్ మీనా

మార్కాపురం సబ్ కలెక్టర్‌గా రాహుల్ మీనా గురువారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సబ్ కలెక్టర్ సేతు మాధవన్‌ను ఎంఎస్ఎంఇ సిఇఓగా బదిలీ అయిన విషయం తెలిసిందే. గురువారం సాయంత్రం సేతు మాధవన్ నుంచి రాహుల్ మీనా చార్జి తీసుకున్నారు. తనను కలిసిన విలేకరులతో రాహుల్ మీనా మాట్లాడారు. రెవెన్యూ శాఖలో అక్రమాలు అరికట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు.

ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి-రేపల్లె


ట్యాబ్ అందజేస్తున్న దృశ్యం

రేపల్లె మునిసిపాలిటీ పరిధిలో గల మూడో వార్డు హైస్కూల్‌లో ఎనిమిదో తరగతి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన బైజూస్ ట్యాబులను కౌన్సిలర్ చదరవాడ శ్రీనివాసరావు గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ కట్టా మంగా సుబ్బారావు, వైస్ చైర్మన్ గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ సంబరాలు

ప్రజాశక్తి-సింగరాయకొండ

మండలంలో గురువారం చెకుముకి సైన్స్ సంబరాల సందర్భంగా మండల స్థాయిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్ష నిర్వహించారు. ప్రశ్నాపత్రాలను ప్రధానోపాధ్యాయులు బి హరేరామ్, కోటపాటి నారాయణ, మహంకాళి నరసింహారావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. మండల స్థాయిలో ప్రథములుగా వచ్చిన విద్యార్థులకు బహుమతులను ఆర్టీసీ రిటైర్ ఉద్యోగి కే.రమణరావు అందజేశారు. జనవిజ్ఞానవేదిక జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ బి హరిబాబు అభినందనలు తెలిపారు.

ఘనంగా సిఎం జగన్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-టంగుటూరు

ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని టంగుటూరులో ఆ పార్టీ నాయకులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం టంగుటూరు కొండపి రోడ్డులోని కార్యాలయంలో సచివాలయం వైసీపీ కన్వీనర్ సోమేపల్లి మురళీకృష్ణ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఏర్పాటు చేయగా వైసీపీ మాజీ సమన్వయకర్త మాదాసి వెంకయ్య కార్యక్రమానికి హాజరయ్యారు.

భార్యను హత్య చేసిన భర్త అరెస్టు


- అనుమానమే కారణం - సిఐ దాచేపల్లి రంగనాథ్

ప్రజాశక్తి-సింగరాయకొండ

అనుమానంతో భార్యను కిరాతకంగా హత్య చేసిన భర్తను అరెస్టు చేసినట్లు సింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్ తెలిపారు. కేసుకు సంబంధించిన వివరాలను సిఐ గురువారం మీడియాకు వెల్లడించారు. ఈ నెల 18న ఉదయం 10 గంటల సమయంలో టంగుటూరు గ్రామపంచాయతీ పరిధిలోని పోతుల చెంచయ్య వెస్ట్ కాలనీలో నివాసముంటున్న పామంజి సంతోషమ్మను ఈమె భర్త పామంజిబాబు అతి కిరాతకంగా హత్య చేశారని చెప్పారు. మతురాలి తరపున కావేరి విజయ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన పోలీసులు నేరం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించినట్లు తెలిపారు. సుమారు 9 సంవత్సరాల క్రితం సంతోషమ్మతో బాబుకు పెద్దల సమక్షంలో వివాహం జరిగిందన్నారు. వీరికి ఇద్దరు అబ్బాయిలు ఉన్నారని, సంతానం కలిగిన తర్వాత భర్త భార్యను నిత్యం అనుమానిస్తూ ఉండేవాడని చెప్పారు. ఆమెను మానసికంగా శారీరకంగా వేధిస్తూ ఉండేవారని, ఎన్నిసార్లు పెద్దలు సర్ది చెప్పినప్పటికీ వినలేదన్నారు. కావలి మండలం చెన్నాయపాలెం నుంచి టంగుటూరు పోతుల చెంచయ్య వెస్ట్ కాలనీకి కాపురం మార్చారని చెప్పారు. ఊరికి దూరంగా వచ్చినప్పటికీ భార్యను నిత్యం అనుమానంతో వేధించడంతో నిత్యం గొడవ జరుగుతుండేదన్నారు. ఈ నేపథ్యంలో భార్యను కత్తితో అతి కిరాతకంగా నరికి చంపి.. మతదేహాన్ని ఇంట్లో పెట్టి తాళం వేసి వెళ్లిపోయినట్లు వివరించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన అనంతరం వివరాలు సేకరించి పామంజిబాబును సింగరాయకొండలోని పాకల సముద్ర తీరం వద్ద అరెస్టు చేశామన్నారు.

కృష్ణమూర్తికి ఘన నివాళి

ప్రజాశక్తి-చీమకుర్తి


కృష్ణమూర్తి (ఫైల్)

మాజీ ఎంపీటీసీ రాయిని కృష్ణమూర్తి పెద్ద కర్మ మండలంలోని ఆయన స్వగ్రామం గోను గుంటలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో కృష్ణమూర్తి కుమారులు రాయిని శంకరరావు, సుధాకరరావు, రాఘవరావు, బీసీ సంఘం రాష్ట్ర నాయకులు గోలి తిరుపతి రావు, కాపు సంఘాల నాయకులు, వైసిపి, టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

మండల స్థాయి

చెకుముకి సంబరాలు విజయవంతం

జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి జయప్రకాశ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో గురువారం జరిగిన మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు విజయవంతమైనట్లు జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. జయప్రకాశ్ తెలిపారు. జిల్లా కేంద్రమైన ఒంగోలు సహా కొండపి, సింగరాయకొండ, టంగుటూరు, మార్కాపురం, వైపాలెం, గిద్దలూరు, కనిగిరి, చీమకుర్తి అన్ని మండలాల్లో నిర్వహించామన్నారు. గత నెలలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత పాఠశాలల్లో నిర్వహించబడిన పాఠశాల స్థాయి పరీక్షల్లో తరగతుల వారీగా 8, 9, 10 తరగతులలో మొదటి స్థానం పొందిన ముగ్గురు విద్యార్థులు ఒక బృందంగా ఆయా పాఠశాలల తరపున చెకుముకి సైన్స్ పరీక్షల్లో పాల్గొన్నారు. ఈ చెకుముకి సైన్సు సంబరాల సందర్భంగా ఆయా మండలాల్లో మండల విద్యాధికారులు, డాక్టర్లు, వివిధ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు, జెవివి నాయకులు పాల్గొని నిత్య జీవితంలో సైన్స్ ప్రాధాన్యత, శాస్త్రీయ ఆలోచన, ప్రశ్నించే తత్వం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారన్నారు. పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థులు ఉత్సాహంగా ప్రశ్నలకు సమాధానాలు రాయడం కోసం చర్చించుకోవడం, ఒకరితో ఒకరు షేర్ చేసుకోవడం వంటివి కనిపించాయి. పాఠశాల స్థాయి సైన్స్ పరీక్షల్లో మొదటి స్థానం పొందిన సర్టిఫికెట్లు విద్యార్థులకు ఈ సందర్భంగా అందజేశామని ఆయన తెలిపారు.

రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా

- పట్టణ ప్రాంతాల్లో 24 గంటల విద్యుత్ సరఫరా

- విద్యుత్ శాఖ ఎస్ఇ కెవిజి సత్యనారాయణ

ప్రజాశక్తి-మార్కాపురం


మాట్లాడుతున్న ఎస్ఇ కెవిజి సత్యనారాయణ

వ్యవసాయ రంగానికి నాణ్యమైన విద్యుత్‌ను 9 గంటల పాటు సరఫరా చేయడం, పట్టణ ప్రాంతాల్లో 24 గంటల విద్యుత్ సరఫరా చేయడం ప్రభుత్వ లక్ష్యమని, విద్యుత్ శాఖ సిబ్బంది దానికి అనుగుణంగా పనిచేయాలని ఆ శాఖ ఎస్ఇ కెవిజి సత్యనారాయణ కోరారు. స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని అధికారులతో గురువారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ప్రభుత్వ సర్వీసులు మినహాయించి సుమారు రూ. 380 కోట్లు బాకీలు ఉన్నాయన్నారు. మార్కాపురం డివిజన్‌లో ఈ వారంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి బకాయిలు వసూలు చేయాలన్నారు. పేరుకుపోయిన బకాయిదారుల కనెక్షన్లు తొలగించాలన్నారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పివి నాగేశ్వరరావు, స్థానిక డిఇ సియా నాయక్, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే జగన్‌ను గెలిపిస్తాయి

మంత్రి సురేష్

ప్రజాశక్తి-టంగుటూరు


మంత్రి సురేష్‌ను సత్కరిస్తున్న దృశ్యం

రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టని సరికొత్త సంక్షేమ పథకాలు జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు అందిస్తున్నారని, ఆ పథకాలే తిరిగి ఆయనను మరోసారి గెలిపిస్తాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. గురువారం మండలంలోని వల్లూరమ్మ దేవస్థానానికి విచ్చేసిన మంత్రి సురేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమన్వయకర్తగా ప్రకటించిన సురేష్ తొలిసారిగా కొండపి నియోజకవర్గం టంగుటూరు మండలానికి రావడంతో నియోజకవర్గంలోని పలువురు వైసీపీ నాయకులు భారీగా వల్లూరమ్మ దేవస్థానానికి విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్‌కు నియోజకవర్గ వైసిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి బద్దెపురి రమేష్ ఆధ్వర్యంలో సిబ్బంది, అర్చక స్వాములు పూర్ణకుంభంతో మంత్రి సురేష్‌ను దేవస్థానంలోకి ఆహ్వానించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దేవస్థానం ప్రాంగణంలో మంత్రి సురేష్ మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకి 175 సీట్లు రావడం ఖాయమని మంత్రి సురేష్ ఈ సందర్భంగా జోస్యం చెప్పారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల వైసీపీ అధ్యక్షులు మల్లవరపు రాఘవరెడ్డి, నాయకులు కుందం హనుమారెడ్డి, సర్పంచ్ వల్లూరు పద్మ, నాయకులు సనగర కోటి, ఎంపీటీసీ ఎల్లసిరి సత్యవాణి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల

సమస్యలు పరిష్కరించాలని సిఎం చిత్రపటానికి వినతి

ప్రజాశక్తి-రేపల్లె

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన కానుకగా రాష్ట్రవ్యాప్తంగా ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లు వై.ఎస్.ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్స్‌లో విధులు నిర్వహిస్తున్న తమ ప్రధానమైన సమస్యలు పరిష్కరించాలని ముఖ్యమంత్రి చిత్రపటానికి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు గురువారం వినతిపత్రం సమర్పించారు. వైయస్సార్ విలేజ్ క్లినిక్స్ ద్వారా గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లకు, 11 నెలల నుండి ఇన్సెంటివ్స్ ప్రోత్సాహకాలు అందడం లేదన్నారు. జీతాలు కూడా సకాలంలో రావటం లేదని చెప్పారు. 2023లో రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులందరికీ 23 శాతం శాలరీ ఇంక్రిమెంట్ ఇచ్చి, 5 సంవత్సరాలు పాటు సేవలు అందించిన సి.హెచ్.వో.లకు మాత్రం ఒక్క రూపాయి కూడా జీతం పెంచలేదన్నారు. ముఖ్యమంత్రి జన్మదినం సందర్భంగా సమస్యలను పరిష్కరించాలని వారి చిత్రపటానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

రైలు ఢీకొని వృద్ధుడు మృతి

ప్రజాశక్తి-బాపట్ల

రైలు ఢీకొని వద్ధుడు మృతిచెందిన ఘటన బాపట్ల పట్టణం, ఉప్పరపాలెం రైల్వే గేట్ వద్ద శనివారం చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాపట్ల పట్టణం, ఉప్పరపాలెంకు చెందిన మున్నం శ్రీమన్నారాయణరెడ్డి(69) గేటు వేసి ఉన్న సమయంలో రైలు పట్టాలు దాటుతుండగా చెన్నై నుండి విజయవాడ వైపు వెళుతున్న ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మతి చెందాడు. గేట్ మ్యాన్ ఇచ్చిన సమాచారం మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు. మృత దేహాన్ని శవాగారానికి తరలించారు. శ్రీమన్నారాయణరెడ్డికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు.

స్కూటీని ఢీకొన్న ట్రావెల్స్ బస్సు

ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-చినగంజాం

ఒంగోలు నుండి చీరాల వైపుకు వెళుతున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఢీకొనడంతో స్కూటీపై వెళ్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలైన ఘటన చిన్నగంజాంలో గురువారం జరిగింది. ఎస్ఐ సురేష్ తెలిపిన ప్రకారం.. ఒంగోలు వైపు నుండి చీరాలకి వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు గురువారం సాయంత్రం చిన్నగంజాం టీ జంక్షన్ దగ్గర అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న స్కూటీని ఢీకొట్టింది. స్కూటీపై ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని 108 ద్వారా చీరాల గవర్నమెంట్ హాస్పటల్‌కి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేశామన్నారు.

రెండు మోటారు సైకిళ్లు ఢీకొని..

ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండలంలోని చెన్నుపాలెం నుంచి హనుమంతుని చెంచుగూడెం వెళ్లే క్రమంలో ఎదురెదురుగా వస్తున్న రెండు మోటారు సైకిళ్లు ఢీకొని గురువారం ముగ్గురు గిరిజనులకు తీవ్ర గాయాలైన సంఘటన చోటు చేసుకుంది. మోటారు సైకిల్‌పై పులిచెర్ల దేవయ్య, కుడుముల వీరన్న చెన్నుపాలెం నుంచి హనుమంతుని చెంచుగూడెం వెళ్తున్నారు. హనుమంతుని చెంచుగూడెం నుంచి దేశావత్ హరియా నాయక్ చెన్నుపాలెం వస్తున్నాడు. ఈ క్రమంలో ఎదురెదురుగా వస్తున్న రెండు మోటారు సైకిళ్లు ఢీకొన్నాయి. ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఐటిడిఏ అంబులెన్స్ డ్రైవర్ నలగాటి వెంకట్రామయ్య నాయుడు యర్రగొండపాలెంలోని ఏరియా వైద్యశాలలో చేర్పించారు. ప్రాథమిక చికిత్సల అనంతరం హరియా నాయక్‌ను పల్నాడు జిల్లా నరసరావుపేటకు తరలించారు.

కల్వర్టు గోడను ఢీకొన్న బైక్

- విద్యార్థి దుర్మరణం

- మరో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి మద్దిపాడు

బైక్ అదుపు తప్పడంతో ఒకరు మతిచెందగా, మరో ఇద్దరు విద్యార్థులు గాయపడిన ఘటన మండల పరిధిలోని వెల్లంపల్లి గ్రామ ఎంట్రన్స్ లో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఎస్సై శ్రీకాంత్ వివరాలు ప్రకారం కొలసనుకోట గ్రామానికి చెందిన డొక్కా వంశీ ఒంగోలులోని ఏకేవీకే కాలేజీలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. పండుగ వేళ తన స్నేహితులతో కలిసి ఒంగోలు నుండి స్వగ్రామానికి అర్ధరాత్రి సమయంలో బయలుదేరగా వెల్లంపల్లి ఎంట్రన్స్‌లోకి వచ్చేసరికి కల్వర్టు గోడను ఢీకొనడంతో వంశీ అక్కడికక్కడే మతిచెందగా మరో ఇద్దరు విద్యార్థులు గాయపడ్డారు. వీరిని ఒంగోలు రిమ్స్ హాస్పిటల్ కు తరలించారు. వంశీ మరణ వార్త తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.



క్యాలండర్ ఆవిష్కరిస్తున్న కరణం బలరామకృష్ణమూర్తి

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - వేటపాలెం

విలువలకు కట్టుబడి ఉన్న పత్రిక ప్రజాశక్తి అని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. మండలంలోని చల్లారెడ్డిపాలెం పంచాయితీ శారదా కాలనీలో ప్రజాశక్తి 2024 నూతన క్యాలెండర్ ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది రోజుల ముందే ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరించి ప్రజలను నూతన సంవత్సరంలోకి తీసుకెళ్లారని కొనియాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కె శివలీల, ఎం శ్రీనివాసరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పి మ్‌కుమార్, మిషన్ కాంట్రాక్టర్ శ్రీనివాసరాజు, అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, గవిని వెంకట్రావు, మాజీ సర్పంచ్ లేళ్ల శ్రీధర్ పాల్గొన్నారు.

నాడు పెయింటర్.. నేడు ఎస్ఐ

పంగులూరు యువకుడు పవన్ కుమార్

ప్రజాశక్తి - పంగులూరు



కీర్తిపాటి పవన్‌కుమార్

నిన్నటి వరకు పొలం పనులు, పెయింట్ పనులు చేసుకుంటున్న ఒక యువకుడు ఈరోజు వెలువడిన ఎస్సై నియామకాల్లో విజయం సాధించి రేపో, మాపో బాధ్యతలు చేపట్టబోతున్నాడు. పంగులూరు గ్రామ దళిత కాలనీకి చెందిన యువకుడు కీర్తిపాటి పవన్ కుమార్ గురువారం వెలువడిన ఫలితాల్లో ఎస్ఐగా ఎంపికయ్యారు. అతనిది నిరు పేద కుటుంబం. తండ్రి రామాంజనేయులు 10ఏళ్ల క్రితం మరణించగా, తల్లి సునీత కష్టపడి ముగ్గురు పిల్లలను చదివించారు. కుటుంబంలో ఉన్న ఆర్థిక పరిస్థితులను తెలుసుకున్న పెద్ద కుమారుడు పవన్ కుమార్ పొలం పనులకు, పెయింట్ పనులకు వెళుతూ తల్లికి చేదోడుగా ఉంటూ వచ్చారు. పవన్ కుమార్ 10వ తరగతి వరకు స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో, ఇంటర్ మాగుంట జూనియర్ కాలేజీలో, డిగ్రీ ఇంకొల్లు దగ్గుబాటి చెంచు రామయ్య డిగ్రీ కాలేజ్ చదివాడు. కాకినాడలో ఎస్సై కోచింగ్ తీసుకొని విజేతగా నెగ్గాడు. కష్టపడి చదువుకొని ఎస్సై ఉద్యోగం సాధించిన పవన్ కుమార్‌ను పలువురు అభినందిస్తున్నారు.



బావి నిర్మాణానికి భూమి పూజ చేయిస్తున్న బలరాం

బావి నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - వేటపాలెం

నీళ్ల బావి నిర్మాణానికి ఎంఎల్‌ఎ కరణం బలరామకృష్ణమూర్తి గురువారం భూమి పూజ చేశారు. పనులు త్వరితగతిన పూర్తి చయాలని ఆదేశించారు. మండలంలోని చల్లారెడ్డిపాలెం పంచాయితీ శారదా కాలనీలో శంకుస్థాపన చేశారు. కొంజేటి చేనేతపురిలో జలజీవన్ మిషన్ కింద రూ.90లక్షలతో ఇంటింటికి త్రాగునీరు అందించే పదకంలో భాగంగా చేనేతపురిలో వాటర్ ట్యాంకు ఊటబావి నిర్మాణం పనులు సాగుతున్నాయి. మరో భావిని శారద కాలనీలో తవ్విస్తున్నారు. కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, వైసిపి మండల అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, జెసిఎస్ ఇంచార్జ్ లేళ్ల శ్రీధర్, గవిని వెంకటరావు, పులి సోమయ్య, గవిని నాగరాజు, బొంతగొర్ల కోటేశ్వరరావు, గడ్డం పోలేసు, పులి నాగార్జున, గొల్లప్రోలు శ్రీరామ్ మూర్తి, బాబురావు, రాజు, కర్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

జగన్‌ను ఓడించే సత్తా అంగన్‌వాడీలకు ఉంది

సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కె సుబ్బారావమ్మ



యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సుబ్బరావమ్మ



సంతమాగులూరులో ఆకులు తింటూ అంగన్‌వాడీల నిరసన

ప్రజాశక్తి - రేపల్లె

జగన్ ప్రభుత్వాన్ని ఓడించే సత్తా అంగన్‌వాడిలకు ఉందని, తెలంగాణ కంటే అదనంగా అంగన్వాడీలకు వేతనాలు చెల్లించలేదని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సుబ్బారావమ్మ అన్నారు. సమ్మె సందర్భంగా శిబిరాని ఆమె గురువారం సందర్శించారు. తెలంగాణ కంటే అదనంగా చెల్లిస్తానన్న జగన్ హామీ ఆర్థిక అంశం అయినప్పుడు ప్రభుత్వ ఉన్నత అధికారులు ఆర్థిక డిమాండ్లు తప్ప అన్ని పరిష్కారం చేస్తామని అంటు పక్కదోవ పట్టిస్తున్నారని అన్నారు. అంగన్‌వాడీల సమ్మె ప్రారంభమై 10రోజులు గడుస్తున్నా ప్రభుత్వ వైఖరిలో మార్పురాలేదని అన్నారు. తెలంగాణాలో ఏర్పడిన నూతన ప్రభుత్వం అంగన్‌వాడీ టీచరుకు రూ.18వేలు, హెల్పర్స్‌కి రూ.13500 చెల్లించాలని ఉత్తరవులు విడుదల చేయడాన్ని స్వాగతించారు. జగన్ ప్రభుత్వం అద్దెలు చెల్లించకుండా నెలల తరబడి పెండింగ్ పెట్టి అంగన్వాడీ టీచర్ల చేత గొడ్డుచాకిరీ చేయించుకుంటున్నారని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2018లో అంగన్‌వాడీలకు చెల్లించే కేంద్ర వాటాలో రూ.వెయ్యి పెంచుతానని ప్రకటించి ఆరేళ్లు గడుస్తున్నా నేటికి చెల్లించలేదని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి పీ రేఖ ఎలిజిబెత్, జిల్లా అధ్యక్షులు కె ఝాన్సీ, సీఐటీయు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ మణిలాల్, సిహెచ్ మజుందార్, కె వాణి, నిర్మల జోతి, కె రత్నకుమారి, ఎన్ కృష్ణకుమారి, ప్రజ సంఘాల నాయకులు కెవి లక్ష్మణరావు, వై కిషోర్, కె అశ్విరాథం పాల్గొన్నారు.

సంతమాగులూరు : అంగన్‌వాడీ కార్యకర్తల సమ్మె 10వరోజుకి చేరుకుంది. స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా జగనన్నకు కేకులు, అంగన్‌వాడీలకు ఆకులు అనే నినాదంతో నిరసన వ్యక్తం చేశారు. యూనియన్ నాయకులు మస్తాన్ బి మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్ల కోసం 10రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పరిష్కరించకుండా దుర్మార్గంగా వ్యవహరిస్తుందని అన్నారు. యూనియన్ నాయకులు శ్రీదేవి, ఎస్తేరా రాణి, నాగమణి, మల్లేశ్వరి పాల్గొన్నారు.

పంగులూరు : తమ సమస్యలు పరిష్కరించే వరకు పోరాటాన్ని ఆపేది లేదని తహశీల్దారు కార్యాలయం వద్ద 10వ రోజు గురువారం అంగన్‌వాడీలు ధర్నా చేశారు. 10రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వంలో కదలిక లేదని అన్నారు. అంగన్‌వాడీల సమస్యలు పాలకులకు పట్టలేదని అన్నారు. డిమాండ్లను సాధించేవరకు పోరాటం ఆపమని అన్నారు.

చెరుకుపల్లి : స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన దీక్ష శిబిరం వద్ద తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు గురువారం కూడా నిరసన కొనసాగించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో మానవహారంగా ఏర్పడి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

పర్చూరు : స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న సమ్మె 10వ రోజుకు చేరింది. మానవహారం ఏర్పాటు చేసి నినాదాలు చేశారు. తమ కోర్కెలు పరిష్కారం అయ్యేవరకు సమ్మె కొనసాగిస్తామని, సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె శ్రీనివాసరావు, బి చిన్నదాసు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్ : అంగన్‌వాడీల సమ్మె 10వ రోజుకు చేరింది. కార్యకర్తలు ఆర్టీసి బస్టాండ్ ఆవరణలో మానవ హారం చేశారు. అంగన్‌వాడీల డిమాండ్స్ పరిష్కారం అయ్యేవరకు తమ పోరాటం ఆగదని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా డిమాండ్ సాధించేవరకు సమ్మె కొనసాగుతుందని నాయకులు తెలిపారు. తహసీల్దారు కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ మీదగా ఆర్టీసీ బస్టాండ్ వరకు నినాదాలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. సిఐటియు కార్యదర్శి వెంకట్రావు, ప్రాజెక్టు లీడర్లు బి సరళ, అనురాధ, లక్ష్మి, కె లావణ్య, కె రమాదేవి, రేవతి, హేమలత, సంధ్యా రాణి, రాజకుమారి, బుల్లెమ్మాయి, పద్మ, కరీము న్నీస, అక్కమ్మ, యశోద, పద్మజ, అంజమ్మ, గీత పాల్గొన్నారు.

భట్టిప్రోలు : అంగన్వాడీలో న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మె 10వ రోజుకు చేరుకుంది. తహశీల్దారు కార్యాలయం దీక్ష శిబిరం, అనంతరం భట్టిప్రోలు, వెల్లటూరు రహదారిపై బ్యానర్‌తో నిరసన చేపట్టారు. మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. యూనియన్ నాయకులు కామేశ్వరి మాట్లాడారు. అంగన్‌వాడీల సమ్మెకు సిఐటియుతోపాటు ఇతర సంఘాలు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి రమాదేవి పాల్గొన్నారు.

కారంచేడు : అంగన్‌వాడీ కార్యకర్తల నిరవధిక సమ్మెలో భాగంగా దగ్గుబాడులో పాత మద్రాసు రోడ్డు బస్టాండ్ వద్ద ధర్నా గురువావరం ధర్నా నిర్వహించారు. గ్రామంలోప్రదర్శన నిర్వహించి సచివాలయం వద్ద మానవహారం నిర్మించారు. సచివాలయం వెల్ఫేర్ అడ్మిన్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు హరిత, శ్రీలక్ష్మి, మేరీ, మరియమ్మ, రాధా, హఫీజ, సరోజిని, క్రీస్తురాజ్యం, సిఐటియు నాయకులు పి కొండయ్య పాల్గొన్నారు.

భట్టిప్రోలు (వేమూరు) : వేమూరు ప్రధాన సెంటర్లో అంగన్‌వాడీలు గరువారం మానవహారం నిర్వహించారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి, కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అమర్తలూరు మండల కేంద్రంలో అంగన్‌వాడీలు మానవ హారం చేపట్టారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి అగస్టీన్ పాల్గొన్నారు.

చీరాల : ఎన్నికలకు ముందు ప్రతిపక్ష నేతగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రేఖ ఎలిజిబెత్ కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టే పద్ధతి మానుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షులు ఎన్ బాబురావు మాట్లాడుతూ డిమాండ్స్ పరిష్కారం అయ్యే వరకు సమ్మె కొనసాగించాలని సూచించారు. కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి ఎం వసంతరావు, యూనియన్ నాయకులు పి ప్రమీల, సులోచన, ఏబ్లూల పాల్గొన్నారు.

కొల్లూరు : అంగన్‌వాడి కార్యకర్తలు చేపట్టిన సమ్మె 10వ రోజుకు చేరింది. సమస్యలు పరిష్కరించాలని బస్టాండ్ సెంటర్ దగ్గర మానవహారం నిర్వహించారు. భిక్షాటన చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బొనిగల సుబ్బారావు, అంగన్వాడి లీడర్స్ ఆదిలక్ష్మి, పద్మ, సౌభాగ్యలక్ష్మి పాల్గొన్నారు.



ఇంకొల్లులో అంగన్‌వాడీ కార్యకర్తల మానవ హారం



కొల్లూరులో అంగన్‌వాడీ కార్యకర్తల నిరసన

ప్రభుత్వ పీజీ సెంటర్ ఏర్పాటు చేయాలి

- ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు
- ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నూతన కమిటీ ఎన్నిక
- జిల్లాలో విద్యాభివృద్ధికి తీర్మానాల ఆమోదం

ప్రజాశక్తి - బాపట్ల రూరల్



ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా మహాసభలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి కెఎస్ లక్ష్మణరావు

ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా మహాసభలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. టౌన్ హాల్ నుండి రథం బజార్ మీదుగా ఎన్జీఒ హెూం వరకు విద్యార్థుల ప్రదర్శన నిర్వహించారు. ఎన్జీవో హెూం ప్రాంగణంలో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలు కలిగిన ఎస్‌ఎఫ్‌ఐ జెండాను ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు పి మనోజ్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన విద్యార్థి సభలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన జాతీయ విద్యా విధానం 2020ను రద్దు చేయాలని అన్నారు. ఈ విద్యా విధానం దేశంలో పేద విద్యార్థులకు చదువును దూరం చేసి విద్యను మరింతగా కార్పొరేట్లకు అప్పజెప్పే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తుందని అన్నారు. విభజన హామీల్లో రాష్ట్రానికి రావలసిన 11కేంద్ర విశ్వ విద్యాలయాలను విస్మరించిందని అన్నారు. యూనివర్సిటీకి రావాల్సిన నిధులను ఇవ్వకుండా జాపం చేసిందని అన్నారు. ఫలితంగా ఉన్నత విద్యలో ఫీజులు భారంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం పేరుతో అభివృద్ధిని గాలికి వదిలేసిందని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ప్రకటిస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత డీఎస్సీ మాటే ఎత్తడం లేదన్నారు. ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయకుండా బైజుస్ వంటి సంస్థలకు సంపాదన దోచిపెడుతున్నారని మండి పడ్డారు. పాఠశాలలతో పాటు సంక్షేమ హాస్టళ్లకు నాడు నేడు వర్తింపజేసి అభివృద్ధికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. పెండింగులో ఉన్న విద్యా దీవెన బకాయిలు వెంటనే విడుదల చేయాలన్నారు. జీవో నెంబర్ 77రద్దుచేసి ప్రైవేటు కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు విద్యాదేవన అమలు చేయాలన్నారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఆర్య మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థుల సమస్యలపై ఎస్‌ఎఫ్‌ఐ కృషి చేసిందని అన్నారు. జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల, ప్రభుత్వ పీజీ సెంటర్, ప్రభుత్వ ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలల కోసం పోరాటాన్ని కొనసాగిస్తామని అన్నారు. మహాసభలో జూనియర్ కళాశాలకు పక్కా భవనాలు నిర్మించాలని, సంక్షేమ హాస్టళ్లకు శాశ్వత భవనాలను నిర్మించాలన్నారు. మహిళలు, విద్యార్థినీలకు రక్షణ కల్పించాలని తీర్మానాలను ఆమోదించారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు ఎన్ శివశంకర్, జిల్లా కార్యదర్శి ఆర్య, జిల్లా కమిటీ సభ్యులుగా ప్రేమ్చంద్, వెంకట్, హైమశ్రీ, హేమ నాగశ్రీ, వెంకట సాయి, చందు, మదన్, సూర్య, అహ్మద్ ఎన్నికయ్యారు.

అంగన్‌వాడీల మానవహారం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు చర్చి సెంటర్‌లో మానవ హారంగా నిర్వహించిన నిరసన తెలిపారు. కార్యక్రమానికి యూనియన్ నాయకులురాలు హేమీమా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జివి. కొండారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. ఇలాంటి విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తే భవిష్యత్తులో గద్దె దింపే ప్రయత్నం అంగన్‌వాడీలు చేస్తారన్నారు. ఆటో యూనియన్ నగర కార్యదర్శి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి హుస్సేన్, తంబి శ్రీనివాసులు మాట్లాడుతూ అంగన్‌వాడీ నిరవధిక సమ్మె యూనియన్ తరపున సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి తంగిరాల మహేష్ , కెవిపిఎస్ జిల్లా నాయకులు అత్తంటి శ్రీనివాసరావు యూనియన్ జిల్లా నాయకులు కె.ప్రశాంతి, కెవి.సుబ్బమ్మ, సంధ్యారాణి, పద్మ , జ్యోతి, నిర్మల ,శేషమ్మ వెంకాయమ్మ, ఉమాదేవి పాల్గొన్నారు.

కనిగిరి : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం చర్చి సెంటర్‌లో మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిసి. కేశవరావు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులుసుజాత, మనోరంజిత, సీత, రాజ్యలక్ష్మి, నారాయణమ్మ, అమల,అనిత, కవిత పాల్గొన్నారు.

దర్శి : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు స్థానిక గడియార స్తంభం సెంటర్‌లో మానవ హారం చేపట్టారు. దీంతో పోలీసులు అక్కడి చేరుకొని మానవహారం చేపట్టేందుకు అనుమతి లేదని అరెస్టు చేస్తామని బెదిరించారు. దీంతో సిఐటియు నాయకులు సందు వెంకటేశ్వరరావు, తాండవ రంగారావు ఎస్ఐ రామకృష్ణతో వాగ్వివాదానికి దిగారు. అంగన్‌వాడీలు సమ్మె చేస్తున్నా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దని పోలీసులు సర్దిచెప్పడం మానవహారంవిరమించారు. ఈ కార్యక్రమంలో అచ్చమాంబ, అజిత, పద్మావతి, ప్రశాంతి, బాలమ్మ, శ్యామల, లక్ష్మీ, పాతిమా, సుజాత, సిఐటియు నాయకులు రంగ నాయకులు, అంజిబాబు పాల్గొన్నారు.



కనిగిరిలో మానవహారం నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

కొండపి : అంగన్‌వాడీలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు కల్పన డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా తహశీల్దారు కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు ధర్నా తెలిపారు. ఈ సందర్భంగా కల్పన మాట్లాడుతూ తమ న్యాయమైన కోర్కెలు కోసం అంగన్‌వాడీలు రోడెక్కినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి.వందనం,కొండపి ప్రాజెక్టు అంగన్‌వాడీ వర్కర్ల యూనియన్ నాయకులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం మద్దతు

అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమ్మెకు మద్దతు తెలిపి మాట్లాడారు. సమస్యలు పరిష్కరించే వరకూ అంగన్‌వాడీల ఉద్యమం కొనసాగుతుందన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి జయప్రకాష్ మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలన్నారు.

పెద్దదోర్నాల : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని యుటిఎఫ్ మండల అధ్యక్షుడు మొద్దు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలకు సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డికెఎం.రఫి, యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, గౌరవాధ్యక్షుడు మందగిరి వర్ధన్, నాయకులు కాశి రాంబాబు, కోటేశ్వరరావు, ఏడు కొండలు, ఇస్మాయిల్, సుధాకర్, అంగన్‌వాడీ నాయకులు షేక్ ముంతాజ్, సుబ్బమ్మ, వెంకటలక్ష్మి, భారతి, ధనలక్ష్మి, మేరికుమారి, కాశీశ్వరి పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: :అంగన్‌వాడీల డిమాండ్లను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసులు హెచ్చరించారు. అంగన్‌వాడీలకు సమ్మెకు మద్దతు తెలిపి శ్రీనివాసులు మాట్లాడారు. అంగన్‌వాడీలపై పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఏరియా కో ఆర్డినేటర్ షేక్ అమీర్‌బాషా, అంగన్‌వాడీ నాయకులు నాగ మల్లేశ్వరి, అరుణ కుమారి, సుజాత, రోజా, మల్లేశ్వరి, పి. సుభాషిని, సి హెచ్.సునీత, అరుణ, కె.జయమ్మ, నాగరాజ కుమారి,పాల్గొన్నారు.

మద్దిపాడు : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు చెవిలో పూలు పెట్టి నిరసనను తెలిపారు. ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించే వరకూ పోరాటం ఆగదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు అంగన్‌వాడీ ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి నాతాని ధనలక్ష్మి, సిఐటియు నాయకులు బంకా సుబ్బారావు, ఉబ్బా ఆదిలక్ష్మి, అంగన్‌వాడీలు రమ, వెంకటసుబ్బమ్మ, ఆదిలక్ష్మి, రజిని, శారద, మాధవి తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరు : సమ్మెలలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు,పాల్గొన్నారు.

మార్కాపురం : సమ్మెలో భాగంగా సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు రిలే దీక్షలు చేపట్టారు. కోర్టు సెంటరులో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గజ్జలకొండ సెక్టార్ నాయకురాలు రమాదేవి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గుమ్మా బాలనాగయ్య, ఎఐటియుసి నాయకులు అందె నాసరయ్య, షేక్ ఖాశిం పాల్గొన్నారు. బేస్తవారిపేట : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి ఇబ్రహీం, సిఐటియు నాయకులు షేక్ అన్వర్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు రాజేశ్వరి, సరళ, శారద, ఆదిలక్ష్మి, శ్రీదేవి పాల్గొన్నారు. **పొదిలి** : సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు




ఒంగోలులో మాట్లాడుతున్న జివి. కొండారెడ్డి



కొండపిలో మానహారం నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు



దర్శిలో పోలీసులతో నాయకుల వాగ్వాదం



వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే బాలినేని

వివాహ వేడుకల్లో బాలినేని,శిద్దా

దర్శి : దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరుడు మద్దిశెట్టి శ్రీధర్ కుమార్తె డాక్టర్ హారిక, డాక్టర్ సాయి దినేష్ వివాహ వేడుకలు హైదరాబాదులో గురువారం నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ మంత్రులు బాలినేని శ్రీనివాసరెడ్డి, శిద్దా రాఘవరావు, వైసిపి నాయకులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

ఫ్యాన్లు బహూకరణ

శింగరాయకొండ : శింగరాయకొండకు చెందిన చిన్ని సహస్ర పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు చైతన్య, పద్మావతి శింగరాయకొండ పంచాయతీ పరిధిలోని తాతయ్య కాలనీలోనున్న గిరిజన సంక్షేమ పాఠశాలకు ఫ్యాన్, చాపలు, విద్యార్థులకు స్టేషనరీ అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవా సహాయకులు, రోటరీ క్లబ్ కార్యదర్శి పంతగాని వెంకటేశ్వర్లు పాఠశాల ఉపాధ్యాయురాలు కత్తి మాధురి తదితరులు పాల్గొన్నారు.



జాస్మిన్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

జాస్మిన్‌కు ద్వితీయ స్థానం

శింగరాయకొండ : ఒంగోలులోని రైస్ ఇంజినీరింగ్ కళాశాలలో భారతదేశ విజ్ఞానమండలి అప్ కాస్ట్ ఆధ్వర్యంలో కౌశల్ పోస్టర్ ప్రజెంటేషన్‌పై జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో శింగరాయకొండ జిల్లా పరిషత్ బాలికలు ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని జాస్మిన్ ద్వితీయ స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.మహాలక్ష్మి తెలిపారు. ఈనెల 30న విజయవాడలో నిర్వహిస్తున్న రాష్ట్ర ఈ పోటీల్లో జాస్మిన్ పాల్గొనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా జాస్మిన్, గైడ్ ఉపాధ్యాయురాలు గౌరీ సుజాతను అభినందించారు.

శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి : జెవివి

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని జన విజ్ఞాన వేదిక నాయకులు డాక్టర్ బి. సీతారామశాస్త్రి పేర్కొన్నారు. స్థానికరెడ్డి మహిళా జూనియర్ కళాశాలలో విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పశ్నాపత్రాలను సీతారామశాస్త్రి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ బాచిమంచి సీతారామశాస్త్రి, వేమన మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నారపురెడ్డి భారతమ్మ, గణిత శాస్త్ర అధ్యాపకులు జంకె సుబ్బారెడ్డి, జన విజ్ఞాన వేదిక జిల్లా సమత నాయకురాలు ఆర్.ఎం. ఝాన్సీ పాల్, జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి, యుటిఎఫ్ నాయకులు ఒద్దుల వీరారెడ్డి, వి. శ్రీరాములు, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఏనుగుల రవికుమార్, సయ్యద్ రఫీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు టంగుటూరి సుధాకర్, కొండెపోగు ప్రదీప్ కుమార్, ఓబినబోయిన రామాంజ నేయులు, మండ్లా సాయిబాబు, మల్లికార్జున, శశిధర్, నరసయ్య, మస్తాన్, రాజు,గొళ్ల సురేంద్ర, శంకర్ రెడ్డి, సాయికష్ణ, రంగయ్య, మహమ్మద్ బాబు, ఏనుగుల శివ, ఎస్‌టియు రాష్ట్ర నాయకులు మండ్ల సజీవ రాజు, షేక్ యాసిన్, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు. **చీమకుర్తి :** జనవిజ్ఞాన ఆధ్వర్యంలో మండల స్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. టాలెంట్ టెస్టుకు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల నుంచి 16 టీములు పాల్గొన్నాయి. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో గోనుగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ బహుమతి, దేవరపాలెం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ద్వితీయ బహుమతి, గురుకుల పాఠశాల విద్యార్థులు తతీయ బహుమతిని సాధించారు. ప్రైవేటు పాఠశాలల విభాగంలో సిపిఎస్ విద్యార్థులు ప్రథమ బహుమతి, గౌతం పాఠశాల విద్యార్థులు ద్వితీయ బహుమతి, లిటిల్‌స్టార్ విద్యార్థులు తతీయని సాధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ జవహర్, లైన్స్ క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ చలువాది బద్రీ నారాయణ, నూనె వెంకట సుబ్రహ్మణ్యం, నూనె హేమ సుందర్ రావు, జెవివి మండల అధ్యక్ష కార్యదర్శులు నల్లూరి వెంకటేశ్వరరావు, చలువాది రమేష్, కోశాధికారి ఆంజనేయులు, లైన్స్ క్లబ్ గెలాక్సీ అధ్యక్షుడు ముత్యాల ప్రసాదు, సోమ శ్రీనివాసరావు దేవదాసు విశ్వభారతి ఎం హరి ప్రసాద్, ప్రిన్సిపల్ శాంతి మాధురి, సుబ్బారావు పాల్గొన్నారు **గిద్దలూరు రూరల్ :** స్థానిక అరుణోదయ పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు డాక్టర్ భూమా బాల నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రశ్న అనేది సైన్స్ అభివద్ధికి మూలమని తెలిపారు. సైన్స్ లేనిదే భూమి మీద మానవుడి మనుగడ సాధ్యం కాదన్నారు. అనంతరం విజేతల వివరాలను చెకుముకి కన్వీనర్ డి. వెంకటేశ్వర్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నారాయణ, డాక్టర్ మోహన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, చంద్రశేఖర్, పాతాళ నాగేశ్వర స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ శివాపురం. ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయుడు గురు ప్రసాద్ పాల్గొన్నారు. **యర్రగొండపాలెం :** జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌ను స్థానిక కష్ణవేణి స్కూల్‌లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జనరల్ సెక్రెటరీ శేఖర్, కష్ణవేణి స్కూల్ ప్రిన్సిపాల్ కష్ణ, ఉపాధ్యా యులు ప్రసాద్, రాంబాబు నాగరాజు, నాగేశ్వరరావు, భారతి పాల్గొన్నారు. **దర్శి :** స్థానిక నీ స్కూల్‌లో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి సైన్సు సంబరాలను నిర్వహించారు. ఈ పోటీల్లో మండల పరిధిలోని తూర్పు వెంకటాపురం, గవర్నమెంట్ హైస్కూల్, కురిచేడు దేకనకొండ, దొనకొండ మండలం ఆరవల్లిపాడు విద్యార్దులు ప్రతిభ చూపి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర నాయకులు కె.సుబ్రహ్మణ్యం, డాక్టర్ బి.కోటిరెడ్డి దేవప్రసాద్, శ్రీనివాసరెడ్డి,వెంకటేశ్వర్లు తదతరులు పాల్గొన్నారు. **కంభం రూరల్** : కంభం బోర్డు స్కూల్ జెవివి ఆధ్వర్యంలో మండల స్థాయిలో చెకుముకి సైన్స్ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాల్యాద్రి మాట్లాడుతూ పోటీ పరీక్షలు విద్యార్థుల్లో సజనాత్మకతను పెంపొందిస్తాయని తెలిపారు. జెవివి మండల అధ్యక్షుడు నారపరెడ్డి రమణారెడ్డి మాట్లా డుతూ విద్యార్థి దశ నుండే శాస్త్ర సాంకేతిక రంగాల పై మక్కువ పెంచుకోవాలన్నారు .ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వరుకుంట్ల వెంకటేశ్వర్లు, జనవిజ్ఞాన వేదిక ఉపాధ్యక్షులు నాగేంద్రుడు, పార్థసారథి ,పాఠశాల ఉపాధ్యాయులు గఫూర్, సలీమా, కుర్షిద ,మణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మార్కాపురంలో ప్రశ్నాపత్రాలు ఆవిష్కరిస్తున్న జెవివి నాయకులు



విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేస్తున్న రోటరీ ప్రతినిధులు

విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో తిమ్మాయపాలెం జెడ్పి ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులు 200మందికి రూ.12వేల విలువ చేసే మాదిరి ప్రశ్న పత్రాల పుస్తకాలు పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు శ్రీరామ చంద్రమూర్తి సౌజన్యంతో గురువారం పంపిణీ చేశారు. హెచ్ఎం గంగాధరరావు అధ్యక్షతన జరిగిన సభలో రోటరీ అధ్యక్షులు మలాది శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో ఉత్తమ ర్యాంకులు సాధించిన ముగ్గురికి ప్రోత్సాహక బహుమతులు ఇస్తామని చెప్పారు. సెక్రటరీ చప్పిడి వీరయ్య మాట్లాడుతూ తిమ్మాయపాలెం పాఠశాల తోపాటు మండలంలోని అన్నీ పాఠశాలలకు అవసరమైన సామాగ్రి తన తల్లీ తదండ్రుల పేరుమీద రోటరీ తరపున సమకూరుస్తున్నారని, అతన్ని ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నర్రా శ్రీలక్ష్మి, సందిరెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



బహుమతి అందజేస్తున్న ఆర్ఎంపి వైద్యులు సుబ్బారావు

బైబిల్ పరీక్షలో ప్రథమంలో 'రిబ్కా'

ప్రజాశక్తి - చిన్నగంజాం

క్రిస్మస్ పండుగ సందర్భంగా క్యారల్స్ నిర్వాహకుడు మేకల మేషక్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన బైబిల్ పరీక్షలో అంబేద్కర్ నగర్ కు చెందిన బడుగు రిబ్కా ప్రథమ బహుమతి సాధించింది. ఆమెకు ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు, సోపిరాల రైల్వే గేటు సెంటర్ నందు గల విజయ క్లినిక్ వైద్యుడు కట్టెబోయిన సుబ్బారావు తన సొంత నిధులు రూ.10వేలతో బహుమతి అందజేశారు. కార్యక్రమంలో పాస్టర్ జాన్ అబ్రహం లింకన్, పెద్దలు సలగల బాబురావు, మేడికొండ వెంకన్న, మేడికొండ యేషయ్య, మేడికొండ దాసు, మేడికొండ భాస్కరరావు, మేకల శాంతి, బత్తుల సోనీ, కట్టా దిలీప్ పాల్గొన్నారు.

మొక్కలు నాటిన రోటరీ ప్రతినిధులు

ప్రజాశక్తి - బల్లికురవ

మండలంలోని ముక్తేశ్వరం యుపి పాఠశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈసందర్బంగా రోటరీ అధ్యక్షులు తాళ్లూరు సాంబశివరావు మాట్లాడారు. పాఠశాలలో గ్రీనరీ ఏర్పాటుకు ఈ కార్యక్రమం ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. అన్నీ ఉన్నత పాఠశాలల్లో మొక్కలు నాటిస్తున్నట్లు తెలిపారు. వాటిని ఆ పాఠశాల సిబ్బంది పరిరక్షించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి మద్దుమాల కోటేశ్వరరావు, సాంబశివరావు, హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పట్టపగలే పర్చూరులో చోరీ

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక పరమడ రామాలయం బజారులో నివాసం ఉంటున్న దొప్పలపూడి అంజమ్మ ఇంటిలో పట్టపగలే గురువారం చోరీ ఘటన ఆ ప్రాంత ప్రజలను ఉలిక్కిపడేలా చేసింది. ఉదయం పదిన్నర గంటల సమయంలో పొరుగువారి ఇంటికి వెళ్ళింది. ఆ సమయంలో ఇంటిలోనికి ప్రవేశించి బీరువా పగలగొట్టి రూ.లక్ష నగదు, 30సవర్ల బంగారం అపహరణకు గురైనట్లు బాధితరాలు పేర్కొన్నారు. ఆమె తిరిగి వచ్చేలోపు దొంగలు ఇంట్లోనికి ప్రవేశించి బీరువా పగలగొట్టి నగదు బంగారం ఎత్తుకపోయినట్లు గుర్తించి వెంటనే ఫోన్ ద్వారా స్థానిక పోలీసులకు జరిగిన విషయం వివరించింది. వెంటనే ఎస్ఐ రవిశంకర్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన అవసరం

ప్రజాశక్తి - బాపట్ల

బాల్యం దశ నుండే విద్యార్థుల్లో మూఢనమ్మకాలను పారదోలి శాస్త్రీయ దృక్పథంపై అవగాహన పెంచేందుకు చెకుముకి టాలెంట్ టెస్ట్ ఎంతగానో దోహద పడుతుందని జెవివి జిల్లా అధ్యక్షులు వై భాస్కరరావు అన్నారు. స్థానిక సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల్లో చెకుముకి టాలెంట్ టెస్ట్ గురువారం నిర్వహించారు. సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ ఈ టెస్టుకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి 9టీములు హాజరయ్యాయి. సరస్వతి పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రైవేటు పాఠశాలల విభాగంలో లిటిల్ ఏంజిల్స్ విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారు. ప్రశ్నపత్రాలకు ఎస్ఎంజి హై స్కూల్ హెచ్ఎం టి రమాదేవి ప్రశ్నపత్రాల కస్టోరియన్‌గా వ్యవహరించారు. పరీక్ష కేంద్రాన్ని జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు సందర్శించారు. ఫిజిక్స్ ఉపాధ్యాయిని ఇందిరమ్మ టాలెంట్ టెస్టును పర్యవేక్షించారు. కార్యక్రమంలో జెవివి పట్టణ కార్యదర్శి బి కోటిలింగాచారి, సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, బి శివరామకృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర రామారావు

ఇంకొల్లు రూరల్ : జెవివి, యుటిఎఫ్ సంయుక్తంగా మండల స్థాయి చెకుముకి పోటీలు స్థానిక బాలికోన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. విజేతలకు ఎంఇఒ పివి రాఘవరావు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి, జెవివి కన్వీనర్ యు చెంచయ్య, యుటిఎఫ్ మండల అధ్యక్షురాలు ఎన్ సమత, ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి, హెచ్ఎం వి ఉదయకుమారి పాల్గొన్నారు.

పర్చూరు : జెవివి, యుటీఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక వైఆర్ ఉన్నత పాఠశాల నందు మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. డిప్యూటి డిఇఒ శ్రీనివాసరావు విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ సత్యనారాయణ, పి వెంకట రామయ్య, వైఆర్ హైస్కూల్ హెచ్ఎం ఈదర రాజశేఖర్, అన్నం బొట్లపాలెం హెచ్ఎం బి భారతి, అడుసుమల్లి హెచ్ఎం వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ మండల అధ్యక్షులు కృష్ణం శెట్టి కిషోర్, గౌరవ అధ్యక్షులు కెడీవి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కెవి సుబ్బయ్య పాల్గొన్నారు.

చీరాల : విద్యార్థుల్లో మేధస్సును పెంచేందుకే జెవివి చెకుముకి పోటీలను నిర్వహిస్తుందని జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర రామారావు అన్నారు. జెవివి మండల స్థాయి చెకుముకి పరీక్షలను స్థానిక కెజిఎం హై స్కూల్ నందు గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో జెవివి అధ్యక్షులు బి పిచ్చయ్య, యుటిఎఫ్ సీనియర్ నాయకులు జి వీరాంజనేయులు, ఎయిడెడ్ కన్వీనర్ కుర్రా శ్రీనివాస రావు, జిల్లా ఉపాధ్యక్షులు బి బిక్షాలు బాబు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ జానిబాష, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్‌వి సుబ్బారెడ్డి, హెచ్ఎం టి కృష్ణమోహన్ పాల్గొన్నారు.

అద్దంకి : జెవివి మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ కాకానిపాలెం జెడ్పి ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించారు. బివి రత్నం మాస్టారు అధ్యక్షత వహిం చారు. హెచ్ఎం ఎన్‌సిహెచ్ గురవయ్య, చక్రాయపాలెం పాఠశాల హెచ్ఎం కెవి శ్రీనివాసరావు మాట్లాడారు. ప్రశ్న పత్రాలను హెచ్ఎం గురవయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్‌జె శ్రీనివాసరావు, లక్కరాజు శ్రీనివాస రావు, కె వీరాంజనేయులు, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

నిజాంపట్నం : స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాల్లో జెవివి మండల స్థాయి చెకుముకి సైన్సు పోటీ పరీక్ష గురువారం నిర్వహించారు. విజేతల వివరాలను జెవివి అధ్యక్షులు దబ్బుకుట్టి హరిబాబు తెలిపారు. జనవరి 7న జిల్లా స్థాయి పోటీ పరీక్ష ఉంటుందని తెలిపారు. యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సీహెచ్ బాపయ్య విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం రామకృష్ణ, జెవివి సభ్యులు చంద్రయ్య, కుమార్, యూటీఎఫ్ అధ్యక్షులు రాజేష్, ప్రధాన కార్యదర్శి గణేష్ రావు, శివశంకర్ పాల్గొన్నారు.

లంక భూములకు పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

నియోజకవర్గంలోని భట్టిప్రోలు, కొల్లూరు మండలాల్లో కృష్ణా నది పరివాహక ప్రాంత లంక గ్రామాల్లో ఎన్నో ఏళుగా సాగు చేసుకుంటున్న సొసైటీ భూములకు మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున చేతులమీదుగా పట్టాలను గురువారం అందజేశారు. స్థానిక మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన పంపిణీ సభకు వైసిపి పట్టణ కార్యదర్శి కుందేటి రమేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి నాగార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడు, ఎక్కడ లేని విధంగా నియోజకవర్గంలో సొసైటీ భూములు పట్టాలు పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. తాను జన్మించిన వెల్లటూరు గ్రామానికి ఏదో ఒకటి గుర్తింపు తీసుకురావాలనే దృక్పథంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న సొసైటీ భూముల సమస్యను పరిష్కరించేందుకు సిఎం జగన్మోహన్‌రెడ్డితో



పట్టాలు పంపిణీ చేస్తున్న మంత్రి నాగార్జున, ఇన్‌ఛార్జి అశోక్

అనేకమార్లు చర్చించినట్లు తెలిపారు. తనపై నమ్మకంతో సిఎం చేపట్టిన కార్యక్రమానికి భట్టిప్రోలు, కొల్లూరు మండలాల్లో 1300లకుపైగా పట్టాలు పంపిణీ చేయడం తనకు ఆనందంగా ఉందన్నారు. తన ప్రయత్నానికి సహకరించిన సిఎంకు, సహచర మంత్రులు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. పెదపులివరు గ్రామంలో మరో 400లకుపైగా పట్టాలు అందించాల్సి ఉందని అన్నారు. అవి కూడా త్వరలోనే పూర్తి చేసి తానే అందిస్తానని హామీని ఇచ్చారు. తాను నియోజకవర్గాన్ని వదిలి వెళ్ళినప్పటికీ నిత్యం తన సొంత నియోజకవర్గ ప్రజలతోనే మమేకమై ఉంటానన్నారు.

కొల్లూరు : ఎంతో కాలంగా పెండింగులో ఉన్న లంక భూముల పట్టాలను మంత్రి డాక్టర్ మేరుగా నాగార్జున గురువారం పంపిణీ చేశారు. 710పట్టాలకు కొల్లూరులో 15, దోనేపూడిలో 272 పట్టాలను అర్హులైన హక్కు దారులకు అందజేశారు. మిగిలినవి కొద్దిరోజుల్లో అందరికీ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి ఇన్చార్జి వరికూటి అశోక్ బాబు, రేపల్లె ఆర్డిఓ హేళ షారోన్, తహశీల్దారు ఎ శ్రీనివాసరావు, ఎంపీడీఒ ఐ సత్యనారాయణ, వేమూరు ఎఎంసి ఛైర్మన్ ఉప్పు శిరీష, మండల వైస్ ప్రెసిడెంట్ మురాల రాంబాబు పాల్గొన్నారు.

సిఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాలు

ప్రజాశక్తి - రేపల్లె

సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు స్థానిక వైసీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు ఆదేశాలతో వైసిపి పట్టణ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించిన అనంతరం కేకును కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ కట్టా మంగా, వైస్ ఛైర్మన్ ప్రశాంత్ కుమార్, విశ్వనాథగుప్తా పాల్గొన్నారు.

చెరుకుపల్లి : సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి 52వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు, వైసిపి ఇన్చార్జి డాక్టర్ ఈవూరి గణేష్ కేక్ కట్ చేశారు. రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అన్నదానం చేశారు. కార్యక్రమంలో బూడా ఛైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, వైసిపి కన్వీనర్ పైనం ఏడుకొం డలరెడ్డి, మాజీ ఎంపీపీ చెన్ను కోటేశ్వరరావు, ఎంపీపీ రత్న ప్రసాద్, జడ్పిటిసి మర్రివాడ పావని, బండారు రామారావు, కామినేని కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సంతమాగులూరు : స్థానిక పిహెచ్‌సిలో సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా వైసిపి ఇన్‌చార్జి పాణ్యం హనిమిరెడ్డి తమ్ముడు పాణ్యం నరసింహారెడ్డి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. జూనియర్ కాలేజీ క్రీడా మైదానాన్ని పరిశీలించారు. తక్షణమే క్రీడా మైదానాన్ని మట్టితో చదును చేయిస్తానని హామీ ఇచ్చారు. ఏల్చూరు కస్తూరిబా పాఠశాలను సందర్శించారు. అక్కడ 220మంది విద్యార్థినిలకు పండ్లు పంపిణీ చేశారు. పాఠశాలకు



కేక్ కట్ చేస్తున్న హనిమిరెడ్డి సోదరుడు నరసింహారెడ్డి

మంచినీటి సమస్య తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట వైసీపీ నాయకులు విప్పల ముసలారెడ్డి, వెన్నపూస జోసెఫ్ రెడ్డి, కృష్ణారెడ్డి ఉన్నారు.

పర్చూరు : సిఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపిపి మేకా ఆనందకుమారి, యద్దనపూడి ఎంపిపి పులగం రజని, పర్చూరు వైస్ ఎంపిపి వీరయ్య, కారంచేడు వైస్ ఎంపిపి యార్లగడ్డ సుబ్బారావు కేక్ కట్ చేసి సిఎం జగన్‌కు జన్మదిన శుభకాంక్షలు తెలిపారు. స్థానిక నేతాజీ వృద్దాశ్రయంలో కేక కట్ చేసి వృద్ధులకు స్వీట్స్, పండ్లు పంపిణీ చేశారు. నవరత్నాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపిన ఏకైక నాయకుడు జగన్ అన్నారు. నృత్య సాహిత్య అకాడమి డైరక్టర్ యద్దనపూడి హరిప్రసాద్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల జీవితాల్లో మార్పు రావాలంటే జగన్మోహన్‌రెడ్డిని సుదీర్ఘకాలం సిఎంగా చూసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కారంచేడు మాజీ వైస్ ఎంపిపి యర్లగడ్డ బుల్లిబాబు, ఎం జగన్నాధం, ఎలికా సుబ్బారావు, బత్తుల కృష్ణ, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ కొలనాటి ఏడుకొండలు, బిల్లాలి డేవిడ్, బుల్లిబ్బాయి, మున్నంగి వీరయ్య, కాళహస్తి కృష్ణమూర్తి, వల్లభరెడ్డి రామకృష్ణారెడ్డి, దాసరి వెంకట్రావు, రవితేజ పాల్గొన్నారు.

చుండూరు : ఎపి సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండలంలోని యడ్లపల్లి జెడ్పి హైస్కూలు విద్యార్థులకు ట్యాబులు వైసిపి ఇంచార్జ్ వరికూటి అశోక్ బాబు గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి దాట్ల సౌజన్య, సర్పంచ్ గాదె శివరామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. మండలంలోని వలివేరు గ్రామంలో జగన్ పుట్టిన రోజు కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

సంతమాగులూరు : సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వై ఎలమంద ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు అట్లా పెద వెంకటరెడ్డి, ఆలూరి శ్రీనివాసరావు, ఇల్లూరి లక్ష్మీశేషు పాల్గొన్నారు.

యద్దనపూడి : వైసిపీ ఆధ్వర్యంలో సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం నిర్వహించారు. డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించి అనంతరం జగన్ జన్మదిన కేకును కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమాంలో ఎంపీపీ పులగం రజిని, వైస్ ఎంపీపీ ఐమాలా శాంసన్, మున్నంగి వీరయ్య, బొబ్బేపల్లి రామకృష్ణ, పణింద్ర, సవరపు వందనం, రామకృష్ణ, తమ్ములూరి కోటయ్య, నాగేశ్వరావు, బిల్లా రంగా, పులుగం చందు పాల్గొన్నారు.

భీమలింగేశ్వరస్వామి నాలయ శిలాశాసనం పరిశీలన

ప్రజాశక్తి - పంగులూరు

స్థానిక భీమలింగేశ్వర స్వామి దేవాలయం 11, 12వ శతాబ్దాలల్లో నిర్మించిన దేవాలయంమని, అక్కడ రాతి శిలాశాసనాలపై లభించిన ఆధారాలను బట్టి కొనిదన చోళ రాజులు నిర్మించిన ఆలయంగా గుర్తించినట్లు భారతీయ పురావస్తు శాఖ శాసన విభాగం సహాయక శాసన అధ్యయనవేత్త ఎం ఏసుబాబు తెలిపారు. ప్రముఖ చరిత్ర పరిశోధకులు విద్వాన్ జ్యోతి చంద్రమౌళి ఇచ్చిన సమాచారం మేరకు కాపీయింగ్ అసిస్టెంట్ అలిగేషన్ యువరాజుతో కలిసి భీమలింగేశ్వర స్వామి దేవాలయాన్ని గురువారం సందర్శించినట్లు తెలిపారు. దేవాలయంలో ఉన్న మూడు శిలాశాసనాలను పరిశీలించి అధ్యయనం చేశామని తెలిపారు. వీటిలో రెండు కొనిదన రాజుల శిలా శాసనాలని తెలిపారు. మరొకటి వెలుగోటి వెంకటగిరి రాజులకు సంబంధించిన శిలాశాసనంగా చెప్పారు. దాదాపు 11, 12శతాబ్దాల్లో ఈ ప్రాంతాన్ని రాజధానిగా చేసుకొని కొణిదన చోళులు పరిపాలించారని అన్నారు. వాళ్ల కాలంలో దేవాలయాలకు, దేవుడికి కొంత భూమిని దానంగా ఇచ్చి, ఆ భూమి ద్వారా నిత్య నైవేద్యాలకు, అభి బలార్చనలకు, ధూప దీపాలకు, భూమిని దానం చేశారని అన్నారు. సూర్య, చంద్రులు ఉన్నంత కాలం ఈ భూమి ఆ దేవాలయానికి, స్వామికి చెందాలని అన్నారు. ఎవరైనా ఈ భూమిని అక్రమంగా తీసుకుంటే 60వేల సంవత్సరాలు పురుగులుగా జీవిస్తారని అన్నారు. గంగా నది ఒడ్డున 1500 ఆవులను చంపిన పాపం మూట కట్టుకుంటారని అన్నారు. పవిత్ర గంగా నది ఒడ్డున పెద్ద కుమారుడి కపాలంలో భోజనం చేస్తారని శపిస్తూ ఈ శిలా శాసనాలపై


శాసనాలు పరిశీలిస్తున్న పురావస్తు శాఖ అధికారులు

చెక్కారని తెలిపారు. ఇలాంటి శాపనాలు చేస్తూ శాసనాలపై చెక్కబట్టే వెయ్యి సంవత్సరాలుగా ఈ భూమిని ఎవరూ కదిలించలేదని, అందువలనే ఈ శాసనాలు ఇక్కడ ఉన్నాయని అన్నారు. ఈ దేవాలయం సంబంధించిన భూమిని వెలుగోటి కుమార తిమ్మనాయుడు ఇచ్చినట్లుగా శాసనాల్లో ఉందని చెప్పారు. ఈ దేవాలయం చూస్తే ఎవరికైనా ఈమధ్య కట్టినట్టుగా అనిపిస్తుందని, కానీ వెయ్యి సంవత్సరాల క్రితం ఈ గుడిని నిర్మించినట్లు తెలిపారు. ఇక్కడ ఉన్న మూడు శాసనాల్లో ఏ శాసనంలోనూ గుడి కట్టినట్లు లేదని అన్నారు. అంటే ఈ శాసనాలు చక్కక ముందే ఇక్కడ గుడి కట్టి ఉంటారని అన్నారు. ఇక్కడ ఉన్న శిలా శాసనాలు ఎండకు ఎండి, వానకు తడిసి, పైభాగం పొరలు లేచిపోతున్నాయని, అందువలన అక్షరాలు అస్పష్టంగా ఉన్నాయని చెప్పారు. ఈ శిలా శాసనాల నమూనాలు చెన్నైకి తీసుకెళ్లి పురావస్తు శాఖ ఆఫీసులో భద్రపరిచి, వాటిలోని ప్రతి అక్షరాన్ని క్షుణ్ణంగా చదివి, వాటిని పరిశీలించి పురావస్తు శాఖ పుస్తకంలో అచ్చువేస్తామని తెలిపారు. పుస్తకాలను కొన్నింటిని దేవాలయంలో కూడా ఉంచుతామని చెప్పారు. దేవాలయానికి వచ్చే భక్తులు దేవాలయం చరిత్ర తెలుసుకునే అవకాశం ఉంటుందని అన్నారు. శిలా శాసనాలు ఉన్నాయి కాబట్టే చరిత్ర చెప్పగలుగుతున్నామని అన్నారు. శిలాశాసనం లేకపోతే భారత దేశ చరిత్ర లేదన్నారు. చరిత్ర మొత్తం 99శాతం శిలాశాసనాల్లోనే ఉందని అన్నారు. అశోక్ మొదలుకొని విజయనగర రాజుల చరిత్ర వరకు శిలాశాసనాల్లోనే ఉందని చెప్పారు. వీటి ఆధారంగానే మనం చరిత్రను చెప్పగలుగుతున్నామని చెప్పారు. ఈ శిలా శాసనాలను గ్రామస్తులు, భారత పౌరులుగా బాధ్యత వహించి భద్రపరచాలని కోరారు. చరిత్ర పరిశోధకులు విద్వాన్ జ్యోతి చంద్రమౌళి మాట్లాడుతూ కొనిదెన రాజులను కొనిదన చోళులు అంటారని అన్నారు. వైష్ణవ, శైవ మతాలకు ఇబ్బంది లేకుండా ఈ ప్రాంతంలో దేవాలయాలను నిర్మించారని చెప్పారు. పంగులూరు, చందలూరు, మణికేశ్వరం, ఎర్రజర్ల గ్రామాల్లో వీరు నిర్మించిన దేవాలయాలు కనిపిస్తాయని అన్నారు. కొనిదెన చోళులు తూర్పున బంగాళాఖాతం నుండి పడమర త్రిపురాంతకం వరకు, దక్షిణాన కందుకూరు నుండి ఉత్తరాన కృష్ణానది వరకు పరిపాలన చేసి అనేక గ్రామాల్లో దేవాలయాలు నిర్మించారనీ అన్నారు. అలాంటి చరిత్రను పోగొట్టుకోకుండా కాపాడాలని చంద్రమౌళి కోరారు. దేవాలయం లోపల గోడలకు ఉన్న శాసనాలకు ఇప్పుడు చాలా చోట్ల టైల్స్ బిగిస్తున్నారని, దీనివలన శిలాశాసనాలు కనిపించకుండా పోతున్నాయని చెప్పారు. గ్రామస్తులు, భక్తులు, విద్యార్థులు, ఈ శిలా శాసనాలను కాపాడుకొని భద్రపరచాలని కోరారు.


ఫ్యాన్లు బహుకరిస్తున్న ఎస్‌బిఐ మేనేజర్ దివాకర్

పాఠశాలకు ఫ్యాన్లు బహూకరణ

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని చందలూరు జెడ్‌పి ఉన్నత పాఠశాలకు అద్దంకి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ దివాకర్ 12సీలింగ్ ఫ్యాన్లను గురువారం అందజేశారు. స్నేహితులతోపాటు తాను కొంత సమకూర్చి బహుకరించినట్లు తెలిపారు. గత ఏడాది ఎన్‌ఎంఎంఎస్ పరీక్షలో అర్హత సాధించిన 16మంది విద్యార్థులకు నిఘంటువులను అందజేశారు. సమావేశంలో హెచ్‌ఎం చందలూరు గిరిజ మేనేజర్ దివాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. దివాకర్ మాట్లాడుతూ విద్య ఒక్కటే మనల్ని ఉన్నత శిఖరాలకు చేర్చగలదని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణారావు, పాఠశాల దాతలు వారసులు అడ్డగడ సుబ్బయ్య, రామలింగ స్వామి, విద్యాదాత వడ్డవల్లి వీరనారాయణ పాల్గొన్నారు.


పంటనష్టం రైతుల జాబితాలో పేర్లు చూసుకుంటున్న రైతులు

రైతుల జాబితా ప్రచురణ

ప్రజాశక్తి - కారంచేడు

ఇటీవల కురిసిన తుఫాను దాటికి మండలంలోని వివిధ ప్రాంతాల్లో నష్టపోయిన రైతులు జాబితా వ్యవసాయ శాఖ అధికారులు గురువారం విడుదల చేశారు. మండలంలోని కొడవలివారిపాలెం, స్వర్ణ గ్రామాల్లో మిచాంగ్ తుఫాన్‌కు దెబ్బతిన్న వరి, మిరప, పొగాకు పంటలను నమోదు చేసిన జాబితాను ఆర్‌బికె కేంద్రాల నందు ప్రదర్శించారు. ఎడిఎ ఎన్ మోహనరావు మాట్లాడుతూ జాబితాలో ఉన్న రైతులు పేర్లు, వారి అకౌంట్ నెంబర్లలో ఏమైనా పొరపాట్లు ఉంటే ఈనెల 22లోపు స్థానిక ఆర్‌బికె సిబ్బందికి తెలియచేసి సరిచేసుకోవాలని చెప్పారు. శనగ పంట దెబ్బతిన్న రైతులకు జెజి-11, కెఎకె2 శనగ విత్తనాలు 80శాతం రాయితీపై పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎఒ కె సుధీరబాబు, కొడవాలివారిపాలెం సర్పంచ్ కొడాలి మోహన్ కృష్ణ (సాగర్), పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాసరావు, ప్రకాష్, విఆర్‌ఓ రామారావు పాల్గొన్నారు.

జగన్ చిత్రపటానికి వినతి

ప్రజాశక్తి - పంగులూరు

రాష్ట్రవ్యాప్తంగా ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్లులలో విధులు నిర్వహిస్తున్న తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన చిత్రపటానికి కమ్యూనిటీ వినతి పత్రం గురువారం సమర్పించారు. గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లకు 11నెలల నుండి ఇన్సెంటివ్, జీతాలు కూడా సకాలంలో రావడంలేదని తెలిపారు. 2023లో ప్రభుత్వం నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులందరికీ 23శాతం శాలరీ ఇంక్రిమెంట్ ఇచ్చి, ఐదేళ్లపాటు సేవలు అందించిన సిహెచ్‌ఓలకు మాత్రం జీతం పెంచలేదని తెలిపారు. పనిచేస్తున్న గ్రామాల్లో ఉండేందుకు హెచ్‌ఆర్‌ఎ ఇవ్వకపోగా తమకు ఇస్తున్న ఇన్సెంటివ్‌ను కుదించి హెడ్ క్వార్టర్స్‌లో నివసించేందుకు ఆ కుదించిన మొత్తాన్ని ఇస్తామని అధికారులు చెప్తున్నారని అన్నారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జె పంగులూరు హెల్త్ ఆఫీసర్లు విష్ణు, ఏసోబు, మార్తా, వాణి, హిమ, పావని, సంధ్య, సుస్మిత, సురేఖ, శిరీష ,అష్ణిత్, స్వప్న, శిల్ప పాల్గొన్నారు.

ప్రజానీకానికి అశోక్ బాబు పరిచయం

ప్రజాశక్తి - భట్టిప్రోలు


అశోక్‌బాబును పరిచయం చేస్తున్న నాగార్జున

స్థానిక ఎఎంసి ఆవరణలో సొసైటీ భూ ముల పట్టాల పంపిణీ సందర్భంగా నూతన ఇన్చార్జి వరికూటి అశోక్ బాబును మంత్రి నాగార్జు న ప్రజా నీకానికి పరిచయం చేశారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి చేసిన సర్వే ప్రకారం తాను ప్రతిపక్ష నేత ఆనంద్ బాబు కంటే ఏడు శాతంపైగా మెజార్టీ పొందే విధంగా సర్వే వచ్చిందని, 12వేలకుపైగా ఓట్ల మెజార్టీతో గెలుపొందే అవకాశం ఉన్నప్పటికీ సిఎం ఆదేశాల మేరకు సంతనూతలపాడులో పోటీ చేసేందుకు వెళ్లినట్లు తెలిపారు. కొండేపి నుండి వరికూటి అశోక్ బాబును వేమూరు ఇన్చార్జిగా సిఎం ఆదేశించారని అన్నారు. అశోక్ బాబుకు తాను వెన్నంటి ఉండి గెలుపుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, ఎంపీపీ డివి లలిత కుమారి, జెడ్పిటిసి టి ఉదయభాస్కరి, వేమూరు ఎంపీపీ వెల్లమాటి మోహన్, భట్టిప్రోలు సర్పంచ్ ధారా రవికిరణ్మయి, వెల్లటూరు మాజీ సర్పంచ్ చౌటూరి లక్ష్మి, మండల ఉపాధ్యక్షులు కె పిచ్చయ్య శాస్త్రి, కో ఆప్షన్ షేక్ సలీం, బట్టిప్రోలు, సూర్యపల్లి సొసైటీ అధ్యక్షులు గుమ్మడి సాంబశివరావు, గోవర్ధనగిరి శేషాచల శ్రీనివాసరావు, ఎంపీటీసీలు, వైసీపీ కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు, మోర్ల సత్యనారాయణ, బాలాజీ, మల్లేశ్వరరావు, తూనుగుంట్ల శ్రీధర్, బుల్లిమంత ఏడుకొండలు, తహశీల్దారు దూళిపూడి వెంకటేశ్వరరావు, పిఒపిఆర్డి ఊహారాణి, ఆర్ఐ శివరామకృష్ణ పాల్గొన్నారు.

ట్యాబ్‌లతో ఉత్తమ ఫలితాలు

ప్రజాశక్తి - అద్దంకి


కర్లపాలెం ఎంఇఒ వెకంటేశ్వరరావు

మండలంలోని ధర్మవరం జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో గురువారం ట్యాబ్‌లు హెచ్‌ఎం వి శ్రీనివాసులు అధ్యక్షతన ఎంపిపి ఎ జ్యోతి, ఎంఇఒ డి గంగాధరరావు, బి సుధాకరరావు పంపిణీ చేశారు. శంకవరప్పాడు పిల్లలకు కూడా టాబ్‌లను అందించారు. వి సుబ్బారావు, సిహెచ్ నారాయణరావు, భాష, వి శ్రీనివాసులు, మధు, లక్ష్మికుమారి, పార్థ సారథి పాల్గొన్నారు.

నగరం : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందించిన బై జ్యూస్ ట్యాబ్ లను విద్యార్థులకు ఎంపీపీ చింతల శ్రీ కృష్ణయ్య పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి నాగమణి, తహశీల్దారు ఎం ప్రమీల, ఎంపీడీఒ చక్రవాణి ప్రసాద్, ఎంఈఓలు కొలసాని హరిబాబు, వీరాంజనేయులు పాల్గొన్నారు

చెరుకుపల్లి : గుల్లపల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల్లో 133మంది విద్యార్థులకు ఎంపి మోపిదేవి వెంకటరమణరావు టాబ్‌లను గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి ఇన్చార్జ్ డాక్టర్ ఈవూరి గణేష్, మాజీ ఎంఎల్ఎ దేవినేని మల్లికార్జునరావు, ఎంపీపీ రత్న ప్రసాద్, జడ్పిటిసి మర్రివాడ పావని, మాజీ ఎంపీపీ చెన్ను కోటేశ్వరరావు, స్కూల్ కమిటీ చైర్మన్ కిషోర్ బాబు పాల్గొన్నారు.

పర్చూరు : నాగులపాలెం గురుకుల పాఠశాల్లో 8వ తరగతి విద్యార్థులకు ఎంపిపి ఎం ఆనంద కుమారి, డిప్యూటి డిఇఒ కె శ్రీనివాసులు 270మంది విద్యార్థులకు ట్యాబులు అందజేశారు. మండల ఉపాధ్యక్షులు వీరయ్య, మాజీ జడ్పీటిసి కొల్లా సుభాష్, ఎంఇఒ ఎం సత్యన్నారాయణ, పి వెంకట రామయ్య, ప్రిన్సిపల్ కెఎస్ రాణి పాల్గొన్నారు.

ఇంకొల్లు రూరల్ : ఎంపిపి బండారు అనూష 113 మంది విద్యార్థులకు గురువారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. సమావేశానికి హెచ్‌ఎం జి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. బాలికోన్నత పాఠశాల్లో 31 మందికి ఎంఇఒ పివి రాఘవరావు ట్యాబ్‌లు అందజేశారు. సమావేశానికి హెచ్‌ఎం వి ఉదయకుమారి అధ్యక్షత వహించారు.

పీవీ పాలెం (కర్లపాలెం) : టాబ్‌లను ఇస్తున్నట్లు ఎంఇఒ ఉయ్యూరు వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో సర్పంచ్ బోలగాని అరుణ కుమారి ఆధ్వర్యంలో విద్యార్థులకు టాబ్‌లు అందజేశారు.

సరైన అభ్యర్థి నేనే : హనిమిరెడ్డి

ప్రజాశక్తి - అద్దంకి


బట్టలు పంపిణీ చేస్తున్న హనిమిరెడ్డి

నియోజకవర్గానికి సరైన అభ్యర్థి తానేనని, అన్ని తాను చూసుకుంటానని వైసిపి నూతన ఇన్‌చార్జి పాణ్యం హనిమిరెడ్డి అన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి 51వ జన్మదిన సందర్భంగా నియోజకవర్గ పరిశీలకులు మారం వెంకారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా నందు రక్తదానం శిభిరం ఏర్పాటు చేశారు. కార్యకర్తలు ఎవరు ఎవరికి భయపడవద్దని అన్నారు. అధిష్టానం వెన్నంటి ఉందన్నారు. వైసిపి అభ్యర్థిగా తానే నిలబడి గెలిచి సిఎంకు బహుమతిగా అందిస్తానన్నారు. అంబేద్కర్ విగ్రహానికి, డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. సిఎం జగన్ పుట్టినరోజు సందర్భంగా బదిరుల పాఠశాల్లో కేక్ కట్ చేసి పిల్లలకు బట్టలు పంపిణీ చేశారు.

వైసీపీ బి ఫాంతోనే పోటీ చేస్తా : కృష్ణ చైతన్య

ప్రజాశక్తి - అద్దంకి



సభలో మాట్లాడుతున్న శాప్‌చైర్మన్ కృష్ణచైతన్య

దుష్ట శక్తుల ఆటంకాలను అధిక మించి వైసీపీ తరపున అద్దంకిలోనే పోటీ చేస్తానని, వైసిపి బి ఫామ్ తనకే వస్తుందని, అత్యధిక మెజారిటీతో తాను గెలుస్తానని శాప్ నెట్ చైర్మన్ బాచిన కృష్ణ చైతన్య అన్నారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో సిఎం జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు, సెమీ క్రిస్మస్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. చైతన్య మాట్లాడుతూ ప్రతిసారి ఎన్నికల సందర్భంలో సిటు విషయంలో కొన్ని ప్రతి కూల సంఘటనలు జరుగుతున్నాయని అన్నారు. జగన్ మోహన్ రెడ్డిపై తనకు పూర్తి విశ్వాసం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. 175కు 175రావాలంటే తన విషయంలో అధిష్టానం పునరాలోచన చేసి, కార్యకర్తలు, ప్రజల అభీష్టం మేరకు నిర్ణయం చేయాలని కోరారు. మాజీ ఎంఎల్ఎ గరటయ్య మాట్లాడుతూ సిఎం జగన్ మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జీసెస్ ఆయనకు మంచి ఆలోచనలు కల్గించి, పునరాలోచించి, మంచి నిర్ణయం తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బల్లికురవ, పంగులూరు, కొరిశపాడు మండలాల వైసిపి కన్వినర్లు చింతల పేరయ్య, శ్రీనివాసరెడ్డి, రావి శ్రీధర్, జ్యోతి హనుమంతరావు, పంగులూరు జడ్పీటీసీ, కొరిశపాడు ఎంపీపీ మునిసిపల్ కౌన్సిలర్స్, వైస్ చైర్మన్ పాల్గొన్నారు.

విద్యార్థులు టెక్నాలజీని అందిపుచ్చుకోవాలి

ట్యాబ్స్ అందజేసిన కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా పోటీపడేలా విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ తెలిపారు. 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం వరుసగా రెండో ఏడాది ట్యాబ్స్ పంపిణీ చేస్తున్న సందర్భంగా జిల్లా స్థాయి కార్యక్రమాన్ని ప్రకాశం భవనంలోని స్పందన హాలులో విద్యాశాఖ అధికారులు గురువారం నిర్వహించారు. కలెక్టర్ తోపాటు తూర్పు రాయలసీమ ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎమ్మెల్సీ పి.చంద్రశేఖర రెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, ఒంగోలు నగరపాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత, ట్రైనీ కలెక్టర్ శౌర్యమన్ పటేల్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వారు ట్యాబ్స్ అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేడు ప్రతి రంగంలోనూ సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతోందన్నారు. ఈ క్రమంలో విద్యాబోధనలో కూడా టెక్నాలజీని సమర్థంగా వినియోగించుకోవడంపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. ఇందులో భాగంగా ఒకటి నుంచి ఐదవ తరగతి కలిగిన పాఠశాలలకు ప్రతి 60 మంది విద్యార్థులకు ఒక స్మార్ట్ టివి, 6 నుండి 10వ తరగతి కలిగిన పాఠశాలల్లో ప్రతి సెక్షన్‌కు ఒక ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ (ఐఎఫ్‌పి) అందించిందన్నారు. వీటికి అదనంగా 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్స్ కూడా అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని 496 పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న 21,617 మంది విద్యార్థులకు వీటిని పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. పాఠశాలల్లో టీచర్లు బోధించిన పాఠ్యాంశాలను తిరిగి ఇంటివద్ద నేర్చుకోవడానికి వీలుగా ముఖ్యాంశాలను వీడియోల రూపంలో ఈ ట్యాబుల్లో చక్కగా పొందుపరిచారన్నారు. విద్యార్థులకు ఏమైనా సందేహాలు వస్తే నివృత్తి చేసుకోవడానికి ఈ ట్యాబ్‌లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ పనిచేసే 'స్విఫ్ట్ చాట్' అనే అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేసినట్లు తెలిపారు. పేదలకు కూడా నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ సదుపాయాలను కల్పించినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయేలా విద్యారంగ అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారన్నారు. విదేశాలకు వెళ్లేందుకు అవసరమైన పరిజ్ఞానాన్ని ప్రభుత్వ విద్యార్థులకు అందించి వారిలో ఆత్మస్థైర్యం నింపుతున్నారని కొనియాడారు. నాడు-నేడు పథకంలో కనీవినీ ఎరుగని రీతిలో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదుపాయాలను వినియోగించుకుని విద్యావంతులుగా, సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఉన్నత స్థాయిని అధిరోహించడానికి సిఎం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారన్నారు. ముఖ్యమంత్రి పుట్టినరోజు ట్యాబ్స్ పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆమె తెలిపారు.ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కుప్పం ప్రసాద్ ప్రసంగించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి విఎస్ సుబ్బారావు, ఎఎల్ఎస్ కో-ఆర్డినేటర్ వి.సుబ్బారావు, డిప్యూటీ డిఈఒలు, ఎంఈఒలు, పలువురు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

కొండపిలో వైసిపి జెండా ఎగరాలి

మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-కొండపి

కొండపి నియోజకవర్గానికి జగన్ మోహన్‌రెడ్డి ఇన్‌ఛార్జిగా ఇవ్వడం జరిగిందని, రాబోయే ఎన్నికల్లో కొండపి నియోజకవర్గంలో వైసిపి జెండా రెపరెపలాడాలని రాష్ట్ర మున్సిపల్ పురపాలక శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి ఆదిమూలపు సురేష్ అన్నారు. గురువారం కొండపి కామేపల్లి రోడ్డులో ఉన్న శ్రీ సీతారామ కళ్యాణమండపంలో కొండపి నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు, సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. ముందుగా కొండపి మండల నాయకులు మంత్రి సురేష్‌కు ఘన స్వాగతం పలికారు. కొండపిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళ్యాణ మండపం వద్ద ఏర్పాటుచేసిన మెగా సెమీ క్రిస్మస్ వేడుకలలో మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ వైసిపి అభ్యర్థుల మార్పుపై ఎల్లో మీడియా రాతలను తుర్పారబట్టారు. ఐకమత్యంతో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేద్దామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం కొండపి నాయకులు బి.ఉపేంద్రచౌదరి, బి.సుబ్బారావు, రావెళ్ల రాజీవ్ చౌదరి మండలంలోని నాయకులు గజమాలతో, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం కొండపి నియోజకవర్గంలో 500 మంది పాస్టర్లకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య ప్రసంగీకులుగా గిద్దలూరు పాస్టర్ ఆర్ .పాల్ వీరాంజనేయులు ప్రసంగించారు. కార్యక్రమంలో నిర్వాహకులు మిడిసల అశోక్, బి.రమేష్, యం.సాంబశివరావు పాల్గొన్నారు.



మంత్రి సురేష్‌ను సత్కరిస్తున్న దృశ్యం

నకిలీ విత్తనాలతో..

నష్టపోయిన రైతన్నలను ఆదుకోవాలి

సబ్ కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి-మార్కాపురం

నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతన్నలు ఆందోళనకు దిగారు. ఈ మేరకు మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్‌కు జరిగిన మోసాన్ని గురువారం సాయంత్రం వివరించారు. పెద్దారవీడు మండలంలోని బోడిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన 36 మంది రైతులు మార్కాపురం పట్టణంలోని భాగ్యలక్ష్మి సీడ్స్‌లో మిరప విత్తనాలు గత జూన్ నెల 24వ తేదీన కొనుగోలు చేశారు. ఎస్‌డబ్ల్యూ 450 రకం విత్తనాలను కొనుగోలు చేసి సాగు చేయగా నేటికీ ఎటువంటి దిగుబడి రాలేదు. ఒక్కో ఎకరాకు సుమారు రూ. ఒక లక్ష యాభై వేలు పెట్టుబడిగా పెట్టారు. మిరప పంట నేటికీ కాపుకు రాలేదు. దీంతో పెట్టిన పెట్టుబడులన్నీ ఆవిరికానున్నాయి. జరిగిన నష్టం వివరించినా విక్రయదారులు పట్టించుకోవడం లేదన్నారు. సుమారు రూ. కోటి వరకు నష్టం జరిగిందన్నారు. ఇది ఒక్క గ్రామంలో జరిగిన నష్టమేనన్నారు. యర్రగొండపాలెం, త్రిపురాంతకం ప్రాంతంలోనూ ఇదే జరిగిందన్నారు. నష్టం పెద్ద మొత్తంలో జరిగిందన్నారు. చేసేదేమీ లేక జరిగిన మోసంపై చర్యలు తీసుకోవాలని, రైతులకు న్యాయం చేయాలని మార్కాపురం సబ్ కలెక్టర్ మాధవన్‌కు వినతిపత్రం అందించారు.

సిఎం దృష్టికి సమగ్ర ఉద్యోగుల డిమాండ్లు

- టీచర్స్ ఎమ్మెల్సీ పి.చంద్రశేఖర్‌రెడ్డి
- రెండో రోజూ కొనసాగిన సమ్మె

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తూర్పు రాయలసీమ టీచర్స్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హామీ ఇచ్చారు. పెండింగ్ సమస్యల పరిష్కారానికి సమగ్ర శిక్ష జెఎసి ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం రెండో రోజుకి చేరుకుంది. సమ్మెకు జెఎసి జిల్లా అధ్యక్షులు ఎం.హరిబాబు అధ్యక్షత వహించారు. సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులను ఉద్దేశించి టీచర్స్ ఎమ్మెల్సీ పి.చంద్రశేఖర్ రెడ్డి సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్లను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ సిఆర్‌ఎంటిలు, డేటా ఎంట్రి ఆపరేటర్స్, ఎంఐఎస్ కోర్డినేటర్స్ మండల లెవెల్ అకౌంటెంట్స్, మెసెంజర్స్, ఆర్ట్స్, క్రాఫ్ట్, పిఇటి సైట్ ఇంజనీర్స్, కెజిబివి స్కూల్స్ టీచింగ్, నాన్ టీచింగ్, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. పని భారం తగ్గించాలని, అన్ని పోస్టులకు కచ్చితమైన జాబ్ చార్ట్ ఇవ్వాలని కోరారు. ఫ్యాప్టో రాష్ట్ర సెక్రెటరీ జనరల్ సిహెచ్ మంజుల మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులందరికి 10 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్, గ్రాడ్యుటీ కల్పించాలి అని కోరారు. ఆపస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ రావణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి లు కూడా సంఘీభావం తెలిపారు. ఎపిటిఎఫ్ యూనియన్ స్టేట్ సెక్రటరీ జనరల్ రఘు బాబు సమగ్ర శిక్ష ఉద్యోగులకు సామజిక భద్రత పథకాలు ఈపిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని కోరారు. బిటిఎ రాష్ట్ర అధ్యక్షులు పర్రె వెంకట రావు మాట్లాడుతూ పదవీ విరమణ వయస్సు 62 ఏళ్లకు పెంచాలి కోరారు. ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాసరావు సమాన పనికి సమాన వేతనం గా పెర్మినెంట్ ఉద్యోగుల్లా పూర్తి వేతనం ఇవ్వాలని కోరారు. ఎంఇఒ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిషోర్ బాబు ప్రసంగించారు. సమ్మెలో సమగ్ర శిక్ష జెఎసి జిల్లా ప్రధాన కార్యదర్శి యు.కళ్యాణి, నాయకులు ఎన్.మధు, ఎన్.చంద్రశేఖర్, కె.శ్యామ్‌బాబు, సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి

'ఆహార తయారీ' పథకాలపై

మాగుంట ప్రశ్న

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

దేశంలో ఆహార పదార్థాల తయారీ పరిశ్రమల సృష్టి మరియు విస్తరణకు "ప్రధాన మంత్రి కిసాన్ సంపద యోజన పథకం"లో అమలు చేస్తున్న పథకాలకు కేటాయించిన నిధులు, పనితీరుపై ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు కేంద్ర ఆహార పదార్థాల తయారీ పరిశ్రమల శాఖ సహాయక మంత్రి, కెయం. శోభా కరంద్ లాజే సమాధానమిచ్చారు. దేశంలో ఆహార పదార్థాల తయారీ పరిశ్రమల సృష్టి విస్తరణకు కేంద్రం అమలు చేస్తున్న కేంద్ర రంగ "ప్రధానమంత్రి కిసాన్ సంపద యోజన పథకం"లో 14 వ ఆర్థిక కమి షన్ కాలంలో రూ. 6,000 కోట్లు, 15 వ ఆర్థిక కమిషన్ కాలంలో రూ.4,600 కోట్లు ఆర్థిక కేటాయింపులు జరగగా, 8 ఉప పథకాలలో రూ.6,067.47 కోట్లు ఆమోదించబడిన తయారీ పరిశ్రమలకు విడుదల చేసినట్లు తెలిపారు. ఈ పథకాలకు సంబంధించి విలువలు, సృష్టి, విస్తరణ, మౌలిక వసతులు/ సదుపాయాలు, పద్ధతులు, భద్రత మరియు నాణ్యతలపై ఆమోదించబడిన ప్రభుత్వ, ప్రైవేటు ఏజెన్సీలు ఆధ్యయనం చేసి అందజేసిన నివేదికల ప్రకారం కేంద్రం చర్యలు తీసు కుంటుందని కేంద్ర మంత్రి తెలియజేశారు.

ఎస్‌సి, ఎస్‌టి రిలీఫ్

రూ.5 కోట్లు ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాకు రూ.5 కోట్ల పెండింగ్ ఎస్‌సి, ఎస్‌టి రిలీఫ్ ఫండ్స్ మంజూరు చేయించాలని, హత్య కేసుల్లో బాధితులకు భూములు, ఉద్యోగాలు మంజూరు చేయించాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జునకు దళిత నాయకులు నీలం నాగేంద్ర రావు, సుజన్ మాదిగ, దారా అంజయ్య విజ్ఞప్తి చేశారు. గురువారం సాయంత్రం సెమిక్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడానికి వచ్చిన మంత్రి మేరుగ నాగార్జునను గెస్ట్ హౌస్ లో దళిత నాయకులు కలిసి దళిత సమస్యలపై చర్చించారు. మంత్రిని కలిసినవారిలో మాల మహానాడు నాయకులు కాకుమాను రవి, తానికొండ ఆనంద్, పాలేటి శ్రీనివాస్‌రావు ఉన్నారు.

ఈవిఎం గోడౌన్ పరిశీలన

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

స్థానిక మామిడిపాలెంలోని ఈవిఎం గోదాములను కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ గురువారం సందర్శించారు. త్రైమాసిక తనిఖీలలో భాగంగా గోదాములో భద్రపరచిన ఈవిఎంల పరిస్థితిని రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలసి ఆయన పరిశీలించారు. సంబంధిత రికార్డులను కలెక్టర్ తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలలో వినియోగించటం కోసం జిల్లాకు వచ్చిన ఈవిఎంలకు ఇటీవల ఎఫ్ఎల్‌సి నిర్వహించి సక్రమంగా ఉన్న వాటిని పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఒక క్రమ పద్ధతిలో గోదాములో భద్రపరిచామన్నారు. లోపాలు ఉన్నట్టు గుర్తించిన ఈ.వి.ఎం.లను ఆ సమయంలోనే ఎలక్షన్ కమిషన్‌కు సరెండర్ చేశామన్నారు. జిల్లాకు కొత్త ఈవిఎంలు రావటంతో ఈసారి ఎన్నికలలో పెద్దగా సమస్యలు ఎదురుకావని ఆయన తెలిపారు. త్వరలోనే రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ర్యాండమైజేషన్ నిర్వహిస్తామన్నారు. కలెక్టర్ వెంట రాజకీయ పార్టీల ప్రతినిధులు వైసిపి నుంచి దామరాజు క్రాంతికుమార్ కాంగ్రెస్ నుంచి ఎస్‌కె రసూల్, బిజెపి నుంచి జి.సత్యనారాయణ, జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు ఉన్నారు.



ఈవిఎంలు పరిశీలిస్తున్న కలెక్టర్

ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-దర్శి

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గంలోని పాస్టర్లందరికీ దుస్తులు పంపిణీ చేశారు. వేడుకల్లో శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ కార్యక్రమాలు పెద్దఎత్తున ప్రవేశపెట్టి ప్రజలందరి మన్ననలు పొందారన్నారు. పాస్టర్లకు కూడా జీతాలు చెల్లించడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో జగన్‌మోహన్‌రెడ్డికి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి పాస్టర్లందరూ, ప్రజలందరూ మద్దతు పలకాలన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి మంచి జరుగుతుందన్నారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం పాస్టర్ల దంపతులందరికీ దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ ఎస్‌ఎం భాష, మాజీ ఎంపిపిలు ఇత్తడి దేవదానం, మోషే, పోశం మధుసూదన్‌రెడ్డి, సోము దుర్గారెడ్డి, చింతలపూడి శ్రీనివాసరెడ్డి, పాస్టర్లు దేవప్రసాద్, నియోజకవర్గంలోని ఐదు మండలాల పాస్టర్లు, నాయకులతో పాటు పెద్దఎత్తున పాస్టర్లు పాల్గొన్నారు.



దుస్తులు పంపిణీ చేస్తున్న బూచేపల్లి

సహకార వ్యవస్థ మనుగడకు సిఎం కృషి

ఒంగోలు కలెక్టరేట్: సహకార వ్యవస్థ మనుగడకు తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి బాటలో సిఎం జగన్మోహన్ రెడ్డి నడుస్తున్నారని ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఛైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి తెలిపారు. స్థానిక పిడిసిసి బ్యాంకు ఆవరణలో సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి 51వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కేకును పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, బ్యాంకు సిఇఒ ఈ.కోటిరెడ్డి కోసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. కార్యక్రమంలో బ్యాంకు సిఈఒ ఈ కోటిరెడ్డి, జిఎం కుంభా రాఘవయ్య పాల్గొన్నారు.